ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 6 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 250 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలోనే సిజేరియన్లు ఎక్కువ

మొత్తం ప్రసవాల్లో 60.7 సిజేరియన్లు

దేశవ్యాప్తంగా చూస్తే ఇది 21.5 శాతమే



## డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు..

# ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

**ఆరు నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా ఏర్పాట్లు**

**విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యందే బాధ్యత**

**పీఈటీల లాగా డ్రగ్స్ గుర్తించేవారిని నియమించాలి**

**ఠాణాల్లో దాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలేసెయ్యండి**

**ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు**

**హోం గార్డుల రోజువారీ వేతనం వెయ్యికి పెంపు**

**ప్రమాదంలో చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు**

**ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇల్లు: సీఎం రేవంత్ రెడ్డి**

**2వేల మందితో ఎస్‌డీఆర్ఎఫ్.. వాహనాల ప్రారంభం**



**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):** "డ్రగ్స్, గంజాయి కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంది. సదరు కేసులు కూడా నాలుగైదేళ్ల విచారణ తర్వాత న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇకపై అలా కుదరదు. డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. 6 నెలల్లో నిందితులకు శిక్షలు పడేలా వీటి ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని

## కొత్త పర్యాటక విధానంపై సీఎం

# రేవంత్ రెడ్డి సమీక్ష !



**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):** తెలంగాణ కొత్త టూరిజం పాలసీని డిసెంబర్ 31లోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి దుబాయ్, సింగపూర్, చైనా వంటి దేశాలు అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు.పర్యాటక విధానం రూపొందించే అంశంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ గత పదేళ్లలో ప్రత్యేకమైన పాలసీ లేకపోవడం వల్ల నష్టపోయాం. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుంది కాబట్టి అత్యుత్తమైన పాలసీని తయారు చేయాలని చెప్పారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశం, ఆస్కారం ఉన్న ప్రాంతాల గురించి సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పర్యాటక అభివృద్ధి సంస్థ రూపొందించిన పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్ ను ఆవిష్కరించారు.టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లను దేవాలయాలతో కనెక్ట్ చేయడం, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులు పెరిగేలా చూడాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం వల్ల టెంపుల్ టూరిజం గణనీయంగా పెరిగిందని, రొటీన్ టూరిజం కాకుండా కాన్సెప్ట్ టూరిజంపై దృష్టి సారించడం వంటి పలు అంశాలను సీఎం సూచించారు.

## విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన

# మహానేత అంబేద్కర్

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):** విద్యతో ఇబ్బందులను అధిగమించవచ్చనే విషయాన్ని బీఆర్ అంబేద్కర్ పూర్తిగా నమ్మారని తెలిపారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. అందుకే దేశం వ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాను ఆయన స్థాపించారని గుర్తు చేశారు. సమసమాజ స్థాపనకు యువత మేధస్సు ఉపయోగపడాలనేది తన ఆకాంక్ష అని అన్నారు. కూకట్‌పల్లి జేఎన్‌టీయూ లో నేడు జరిగిన అంబేద్కర్ వర్ధంతి



# దేశవ్యాప్తంగా 85 కేంద్రీయ విద్యాలయాలు.

### కేంద్ర కేబినెట్ ఆమోదం


**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):** దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతోపాటు 28 నవోదయ విద్యాలయాలను ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను..

అనకాపల్లి, చిత్తూరు జిల్లా వలసపల్లె, సత్యసాయి జిల్లా పాలసముద్రం, గుంటూరు జిల్లా తాళ్లపల్లె, పల్నాడు జిల్లా రొంపిచెర్ల, కృష్ణా జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా నూజివీడు, నంద్యాల జిల్లా డోన్ లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.

తెలంగాణకు 7 నవోదయ విద్యాలయాలు..

తెలంగాణలో జగిత్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేటలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.



## 2 వేల మందితో

# ఎస్డీఆర్ఎఫ్..

### ప్రత్యేక బలగాలకు 35.03 కోట్లు మంజూరు !




# కుటుంబ సర్వేకు సహకరించండి

## కెసిఆర్‌కు పొన్నం వినతి



## ఇక బెన్ ఫిట్ షోలకు

# నో పర్మిషన్ ..

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి



# డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు..

# ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

అధికారులను ఆదేశించాం. అంతేనా.. న్యాయ వ్యవస్థ, న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీఈటీ తరహాలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలను గుర్తించే వారిని కచ్చితంగా నియమించుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలు పట్టుబడితే యాజమాన్యాల్ని బాధ్యుల్ని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతోందని, ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా 4 కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు.

నాడు పోలీసలు రాజకీయ ఒత్తిళ్లు, ఆదేశాల మేరకే పని చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పైరవీలకు తావు లేకుండా సమర్థతను బట్టి వారికి తగు హోదా కల్పించామని చెప్పారు. పైరవీలకు ఆస్కారం లేకుండా పాలనను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేశామన్నారు. "నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకప్పుడు, హత్యలు, రేప్‌లు, ఆర్థిక నేరాలు ఉండేవి. ఇప్పుడు సైబర్, డ్రగ్స్ నేరగాళ్లు కనిపిస్తున్నారు. వీరిని కట్టడి చేసేందుకు కఠినంగా వ్యవహరించాలి. అలాగే, ఇప్పుడు బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరుతున్నారు. ఆక్టోపస్, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ తరహాలో వీరిలో కొందరికి డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వండి" అని సూచించారు. సైబర్ నేరాల్లో గత ఏడాది రూ.12 కోట్లు రికవరీ చేస్తే ఈ ఏడాది రూ.100 కోట్లు చేశారని తెలిపారు. ప్రమాదకర సింథటిక్ డ్రగ్స్ తెలంగాణను పట్టిపీడిస్తున్నాయని, అందుకే టీజీ న్యాబ్ ఏర్పాటు చేశామని, వందలాది మంది సిబ్బందిని కేటాయించామని, దాంతో, మత్తు పదార్థాలు విక్రయించే వారు రాష్ట్రంలోకి రావాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యసనం కాలేజీల్లోనే కాకుండా స్కూళ్లకూ పాకిందని, పిల్లలు మత్తుకు బానిసలైతే అభివృద్ధికి భంగం కలుగుతుందని, దీనిపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలెయ్యండి

పోలీస్ స్టేషన్లకు వచ్చి డాబు, దర్పం ప్రదర్శించే వారిని నిర్దాక్షిణ్యంగా లోపలెయ్యాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. "పోలీసులు బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీగా ఉండమని కాదు. బాధితులకు, అన్యాయం జరిగిన వారు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి న్యాయం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. కబ్జాకోరులు, హంతకులు, ఆర్థిక నేరగాళ్లతో ఫ్రెండ్లీగా ఉండమని కాదు" అని స్పష్టం చేశారు. కొందరు పోలీసుల తీరుతో అందరూ విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజా ప్రతినిధి కూడా మర్యాదగా వ్యవహరించాలని, వాళ్లు అమర్యాదగా వ్యవహరించినప్పుడు మీరు మర్యాదగా ఉంటే కొన్ని సందర్భాల్లో చేతగానితనంగా సమాజానికి సందేశం ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. నేరగాళ్లు ఎంతవారైనా.. రాజకీయ నాయకులైనా హోదాతో సంబంధం లేకుండా లోపలెయ్యాలని నిర్దేశించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా తీసుకున్నామని, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు పెంచుతామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

హోంగార్డులకు రోజుకు వెయ్యి

'పోలీసులతో సమానంగా అవసరమైతే అంతకంటే ఎక్కువగా హోం గార్డులు పనిచేస్తున్నారు. వారికి ప్రస్తుతం ఇస్తున్న రోజువారీ గౌరవ వేతనం రూ.921 నుంచి వెయ్యి రూపాయలకు పెంచుతున్నాం. వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుంచి రూ.200కు పెంచుతున్నాం. హోంగార్డులు ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ప్రమాదంలో చనిపోయే హోంగార్డులకు ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం చెల్లించే విధానం లేదు. అందుకే వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది" అని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డు ఇచ్చేందుకు విధివిధానాలు తెస్తున్నామని, హోం గార్డులకు కూడా హెల్త్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి మెరుగైన వైద్య సహాయం అందిస్తామని ప్రకటించారు. వీటన్నిటినీ జనవరి ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామన్నారు. హోం గార్డు నుంచి డీజీపీ వరకు వారి పిల్లలు చదువుకునేందుకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ని తలదన్నేలా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

తుపాకీ పట్టి..

హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ స్టాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఆయా విభాగాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద వారి పనితీరును సిబ్బంది సీఎంకు వివరించారు. పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను ప్రదర్శించగా.. సీఎం వాటిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్నిటిని చేతిలోకి తీసుకుని వాటిని ఎక్కుపెట్టారు. గ్రేహౌండ్స్ బలగాలు, పోలీస్ జాగిలాల విన్యాసాల్ని తిలకించారు.

ఎస్‌డీఆర్ఎఫ్ వాహనాలు, లోగో ప్రారంభం

ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో అగ్నిమాపక శాఖ డీజీ వై.నాగిరెడ్డి నేతృత్వంలో 2 వేల మంది సిబ్బందితో ప్రత్యేకంగా ఎస్‌డీఆర్ఎఫ్ ఏర్పాటు చేశారు. దీనికి ప్రభుత్వం నూతనంగా వాహనాలు, ఇతర పరికరాలు కేటాయించింది. ఎన్టీఆర్ మార్గ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం (ఎస్‌డీఆర్ఎఫ్) నూతన వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నూతనంగా రూపొందించిన ఎస్‌డీఆర్ఎఫ్ లోగోను ఆవిష్కరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల ప్రత్యేక విన్యాసాల్ని తిలకించారు.

శాంతి భద్రతల సమస్యలు తెచ్చేందుకు కుట్రలు: భట్టి

పోలీసుల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎలాంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేందుకు ఎస్‌డీఆర్ఎఫ్ వ్యవస్థను బలోపేతం చేశామని, విపత్తులు వస్తే కేంద్ర బలగాలపై ఆధారపడాల్సిన పరిస్థితిని అధిగమించామని తెలిపారు. సైబర్ నేరాలు సవాల్‌గా మారుతున్నాయని, వాటిని అదుపు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. హైదరాబాద్‌లో గందరగోళ పరిస్థితులు సృష్టించి శాంతి భద్రతల సమస్యలు తెచ్చేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, వాటిని సాగనివ్వబోమని స్పష్టం చేశారు. డయల్-100కు వచ్చే ఫోన్‌ల విషయంలో వేగంగా స్పందిస్తున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. టెక్నాలజీ వాడకంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందున్నారని చెప్పారు. హోం శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, నిఘా విభాగం చీఫ్ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అదనపు డీజీపీ మహేష్ భగవత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2 వేల మందితో

# ఎస్డీఆర్ఎఫ్..

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ మైదానంలో ఈరోజు హోంశాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాన్ని (ఎస్‌డిఆర్ఎఫ్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. కాగా, ఎస్‌డీఆర్ఎఫ్ ఏర్పాటు, ఆధునికీకరణ కోసం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది.

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళానికి చెందిన బోట్లను కూడా సీఎం ప్రారంభించారు. అదేవిధంగా ఈ వేడుకల్లో తెలంగాణ పోలీసుల ధైర్యసాహసాలను చాటిచెప్పేలా పలు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల ప్రదర్శన ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆకట్టుకుంది.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. పోలీసులపై ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందన్నారు. సైబర్ నేరాల నివారణకు ప్రభుత్వం పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. పోలీసు శాఖలో ఎలాంటి అవాంతరాలు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేశామని సీఎం పునరుద్ఘాటించారు.

ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ విధుల్లో చేర్చి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీసు శాఖ సద్వినియోగం చేసుకుంటుందన్నారు. డ్రగ్స్ అమ్మకానికి హైదరాబాద్ భయపడే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలని సీఎం సూచించారు.

%అలాగే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సంస్థల యజమాన్యాలతో పోలీసు కమిషనర్లు క్రమశిక్షణా సమావేశాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో తీర్పు వెలువరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇక బెన్ ఫిట్ షోలకు

# నో పర్మిషన్

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**

టాలీవుడ్‌కు బిగ్ షాక్ తలిగింది. తెలంగాణలో ఇకమీదట బెనిఫిట్ షోస్‌కు అనుమతులు ఇవ్వబోమని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టంచేశారు. పుష్ప-2 సినిమా కోసం రాష్ట్ర ప్రభుత్వం బెనిఫిట్ షోలకు అనుమతినివ్వగా.. బుధవారం రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్లలో రాత్రి 9 గంటల ప్రాంతంలో ఫ్యాన్స్ కోసం బెనిఫిట్ షో వేశారు. ఆ టైంలో అనుకోకుండా అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో సహా సినిమా చూసేందుకు సంధ్య థియేటర్కు వచ్చారని విషయం తెలిసి ఫ్యాన్స్ ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది.

ఈ ఘటనలో ఓ మహిళ మృతిచెందగా, ఆమె కొడుకు ప్రస్తుతం కిమ్స్ ఆస్పత్రిలో చావుబతుకుల మధ్యలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ విషాద ఘటన నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతిని నిరాకరించినట్లు సమాచారం. అలాగే కోట్లాది రూపాయిలు కలెక్షన్లు వచ్చాయంటున్న చిత్ర యూనిట్ కనీసం చనిపోయిన మహిళ కుటుంబానికి కనీసం రూ 25 లక్షలు ఇచ్చి ఆదుకోలేరా అంటూ కోమటిరెడ్డి ప్రశ్నించారు.. ఇంత దుర్ఘటన జరిగితే కనీసం ఆ చిత్ర హీరో ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధకరమన్నారు..

# తెలంగాణలోనే సిజేరియన్లు ఎక్కువ

న్యూఢిల్లీ, డిసెంబరు 6: తెలంగాణలో మొత్తం ప్రసవాల్లో 60.75 సిజేరియన్లేనని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే(ఎన్ఎఫహెచ్ఎస-5) ఆధారంగా ఢిల్లీలోని జార్జ్ ఇన్‌స్టిట్యూట్ జరిపిన అధ్యయనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా చూస్తే ఇది 21.5శాతంగా ఉన్నట్లు తెలిపింది. దేశంలోని 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల్లో 15-49 ఏళ్ల వయసు ఉన్న 7.2 లక్షల మంది మహిళల ప్రసవ వివరాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ వివరాలు ద లాన్సెట్ రీజనల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఆసియా జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ అ?ధ్యయనం ప్రకారం.. దేశంలోని ప్రతి అయిదుగురిలో ఒకరు సీజేరియన్ (సి-సెక్షన్) ఆపరేషన్ ద్వారానే జన్మిస్తున్నారు. ఈ శస్త్రచికిత్సలు ఎక్కువ శాతం ప్రయివేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారే ఈ ఆపరేషన్లవైపు మొగ్గు చూపుతున్నారు. సిజేరియన్లలో రాష్ట్రాల వారీగా బాగా తేడాలు ఉన్నాయి. నాగాలాండ్‌లో 5.2 శాతం మేర సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతుండగా, తెలంగాణకు ఏకంగా 60.7 శాతం శాతం మేర ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయి. వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండడం, ఆర్థిక స్థోమత, సహజ ప్రసవాలంటే భయం, బిడ్డ జననానికి ముహూర్తాలు చూసుకోవడం వంటి అంశాలు సిజేరియన్ల వైపు మొగ్గు చూపడానికి కారణాలవుతున్నాయి. బిహార్ వంటి పేద రాష్ట్రాల్లో డాక్టర్లు సి-సెక్షన్ ఆపరేషన్లు చేయాలని చెప్పినా అక్కడి వారు మాత్రం సహజ ప్రసవాలనే కోరుకుంటున్నారు. కాగా, 2019-21 సంవత్సరాల్లో ఆస్పత్రుల్లోని సమాచారం ఆధారంగా జాతీయ ఆరోగ్య సర్వే నిర్వహించారు.



## విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన

# నేత అంబేద్కర్

కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ముందుగా ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం సకల సమస్యలకు పరిష్కారమని అన్నారు. అసమానతలు లేకుండా ఉంటే భారత్ ఎన్నడో ప్రపంచాన్ని జయించేదని అన్నారు. రాజ్యాంగం ఒక్కటే సకల సమస్యలకు పరిష్కారం చూపుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే సంవిధాన్ సమ్మాన్ బచావ్ సమ్మేళన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. సమాజ పరివర్తన, సమస్యలకు పరిష్కాం చూపేది రాజ్యాంగమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. భారతదేశంలో మానవ వనరులు అద్భుతంగా ఉన్నాయని ప్రపంచాన్ని జయించే శక్తి, మేధస్సు మనలో ఉందని తెలిపారు. జాతుల మధ్య పోరాటాలతోనే ఆ శక్తి మొత్తం నిర్వీర్యం అవుతోందని భట్టి అభిప్రాయపడ్డారు.

## కుటుంబ సర్వేకు సహకరించండి

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రతిష్టాత్మకంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతోందని, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు , ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికీ ఎవరైనా తమ సమాచారాన్ని ఇవ్వకపోయి ఉంటే మీ ప్రాంత సమాచార సేకరణ అధికారి ఎన్యుమరెటర్స్ ని పిలిచి సమాచారం ఇవ్వాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన వీడియో సందేశం ఇచ్చారు.

గతంలో మేమూ ఇచ్చాం

రాజకీయాలు లేవని, గతంలో టిఆర్ఎస్ పార్టీ సమాచారం సేకరించినప్పుడు కూడా ప్రతిపక్ష నాయకులుగా తామంతా సమాచారాన్ని ఇచ్చామని మంత్రి పొన్నం గుర్తుచేశారు. ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పలువురు నాయకులు సమగ్ర కుల సర్వేలో పాల్గొనలేదని పొన్నం అన్నారు, రాజకీయ పార్టీల నాయకులందరూ కుల సర్వే కు సహకరించాలని, సమాచారాన్ని ఇవ్వకుండా బీసీలకు వ్యతిరేకంగా ఈ సర్వే నిర్వహణకు వ్యతిరేకంగా భావం ఉంటే చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న సర్వేలో రాజకీయ నేతలు లేకుండా ఉంటే మంచిది కాదని, సమాచార శాఖలో లీడర్లు భాగస్వాములై వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఎవరైనా రాకపోతే పోస్టులు పెట్టి విమర్శించడం కాదని, సమాచార లోపంతో, అవగాహనా లోపంతో అధికారులు రాకపోయి ఉంటే బాధ్యతగల వాళ్లుగా అందరూ సమాచారాన్ని ఇచ్చేలా ఈ సర్వేలో పాల్గొనాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా కెసిఆర్, కిషన్ రెడ్డిలు ఈ సర్వే సక్సెస్ కు సహకరించాలని కోరారు.

## కొత్త పర్యాటక విధానంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష !

పర్యాటకులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయడంపై అధ్యయనం చేయాలన్నారు. విమానాశ్రయం నుంచి 20 నిమిషాల్లో చేరుకునేలా కన్వెన్షన్ సెంటర్ ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక శాఖ స్థలాల లీజులపైన ఆరా తీసిన ముఖ్యమంత్రి వాటిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని అదేశించారు. లీజు ముగిసినా ఖాళీ చేయని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకనుంచి మంచి గుర్తింపు ఉన్న కంపెనీలకు మాత్రమే పర్యాటక స్థలాలను లీజుకు ఇవ్వాలని సూచించారు. ఖాళీ చేయబోయే ఉస్మానియా ఆసుపత్రి హెరిటేజ్ భవనాన్ని మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. చార్మినార్ కు పర్యాటకులు పెరిగేలా అక్కడ పరిస్థితులు కల్పించాలని.. సొంత కాళ్లపై నిలబడేలా టూరిజం శాఖ కసరత్తు చేయాలన్నారు.

ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు..




ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

ఒకే రోజు ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలకు
చెందిన వివిధ రకాలైన వృత్తులు ద్వారా తమ జీవనోపాధికి ఉపయోగపడే ఉపకరణాలు అందించటం చాలా సంతోషదాయకం అభినందనీయమని
పలువురు వక్తలు కొని ఆడినారు పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన వైరా లో జరిగిన కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వైరా వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాసరావు సతీమణి డాక్టర్ నాగ సుధ దంపతుల కుమారుడు అకిల్ మరియు మిరియం ల స్టేజ్ సెలబ్రేషన్స్ పురస్కరించుకొని 110 సేవా కార్యక్రమాలు చేయడం అమెరికాలో స్థిరపడినప్పటికిని సొంత ఊరును గుర్తుంచుకొని తన మాతృభూమిలో జీవిస్తున్న నిరుపేదలు సహాయం అందించటం అభినందనీయమని వక్తలు కొనియాడినారు మధు విద్యాలయాల సంస్థ చైర్మన్ గారు మల్లెంపాటి వీరభద్రరావు అకిల్ మిరీయంల స్టేజ్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేసినారు చిత్తలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ స్థాపించిన ప్రధాన ఉద్దేశం తమ జీవనోపాధికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు సహాయం అందించటం తద్వారా వారు భవిష్యత్తుకు చక్కని మార్గం ఏర్పరచుకోవాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన 35 వేల రూపాయలు విలువచేసే యూనిఫామ్స్ వైరా ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న మాదిరిగా 115000 రూపాయలు విలువచేసే బాల వికాస్ ఉపకార వేతనాలు రూపేనా ఆర్థిక సహాయం, వందమంది విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన రాత సామాగ్రి 14మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు ఎనిమిది మంది రైతులకు పట్టాలు 40 మంది యువత మరియు వికలాంగులకు కుట్టు మిషన్లు ముగ్గురు వికలాంగులకు బట్టల షాప్ నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి 16 మంది కిరాణా దుకాణం నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి, నలుగురికి ఫ్యాన్సీ షాపు నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి ఆరుగురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు రెండు పాఠశాలలకు టై మరియు బెల్ట్స్ పంపిణీ , నిరుపేద విద్యార్థులు మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా పదివేల రూపాయలు నగదు అందజేయగా మొత్తం 11 లక్షల రూపాయలు విలువచేసే సామాగ్రి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగ సుధ, అకిల్ మరియు మిరియం ఉపాధ్యక్షులు చౌడవరపు బదరీ నారాయణ కార్యదర్శి కవిత రాణి ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు, ఏబుల్ ఇండియా ప్రతినిధి జోజు ఖమ్మం స్కిల్ ఫౌండేషన్ డైరెక్టర్ రాంబాబు సాయికిరణ్ , మిట్టపల్లి భాస్కర్, హిమబిందు సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య సూరి ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్, డిఎన్ఎఫ్ , లయన్స్ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొని కాబోయే జంటకు అభినందనలు తెలియజేశారు.



## ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తున్నందుకు అరెస్టులా ఇదేనా ఇందిరమ్మ రాజ్యం... రవి కిరణ్, నారాయణ యాదవ్.




**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ ని శుక్రవారం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించే తలపెట్టిన జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్ళనివ్వకుండా తెల్లవారుజామున వారి ఇంటి వద్ద నిర్బంధించి అరెస్ట్ చేసిన పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ప్రజలకు ఇచ్చిన హామీల పై ప్రశ్నిస్తున్నందుకు అరెస్టుల ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు.

## అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా ...సోహెల్.



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6 గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మంగళవారం మండలంలోని ఈదులపల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి “సింబల్ ఆఫ్ నాలెడ్జ్”గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.ఫీల్డ్అసిస్టెంట్. మౌలానా బేగరి. శ్రీనివాస్.బేగరి. పండు బిగరి.. జనార్ధన్ ఎర్రలా. ప్రైంకుమార్ ఎర్రల్ల. రాజు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిని సన్మానించిన హనుమంతరావు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

ఝరసంగం మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలవడానికి విచ్చేసిన నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మరియు జహీరాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పట్లోళ్ళ నాగిరెడ్డి ని యువ నాయకులు అభిలాష్ రెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్ పాటిల్, సుధాకర్ రెడ్డి, పరమేశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ మండల్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

మాజీ మంత్రి హరీష్ రావుని అక్రమంగా అరెస్టు చేయడం చాలా అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను ఈ విదంగా అధికార బలంతో పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్ లు చేస్తు బి.ఆర్.ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్నది. ఎవ్వరు భయపడేది లేదు ఇది పూర్తిగా అప్రాజాస్వామికం. అక్రమ అరెస్ట్ లతొ ప్రశ్నిచే గొంతులను ఆపాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం ఈ విదంగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మండల్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం ఇలానే అంచివేత ధోరణి అవలంబిస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డా౹౹ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, భద్రాచలం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించాము..ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుంది.భారతదేశ చరిత్రలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి 156 అడుగులు అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది. భారత రాజ్యాంగంలో నిర్మించినటువంటి అంశాలన్నీ కూచా తప్పకుంటా కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర 10 సంవత్సరాల పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు, అట్టడుగు స్థాయి ఉన్నటువంటి దళితులకు , గిరిజనులకు, ముస్లిం మైనారిటీలకు వెనుకబడిన తరగతుల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఫలాలు అమలు చేయడం జరిగింది.

ఈనాటి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్ళబొల్లి మాటలు చెప్పి అధికారానికి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట్టా ముంచుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉందో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటాం.. జై తెలంగాణ

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు..కోటగిరి ప్రబోధ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహారావు, అంబటి కర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు , అయినాల రామకృష్ణ, పసుపులేటి రమేష్, నానిపల్లి శ్రీను, యువజన విద్యార్థి మండల సంఘ



నాయకులు, బద్ది బాబి, డానియల్ ప్రదీప్,అంబటి కర్ర రవివర్మ, కొలిపాక శివ, గోళ్ళ గణేష్, రాహుల్, సోంపాక మధు తదితరులు ఉన్నారు....

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి: సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి

### బంద్ విజయవంతం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :**

మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని సిఐటియు పట్టణ కన్ను ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ ల వద్ద ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోలు కిరాయిలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతూ ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చింది గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ ఆ హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. అంతేకాకుండా ఆటో కార్మికులకు ఎన్నో ఏళ్లుగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్ని సంఘాలు, జేఏసీ, గా ఆందోళన పోరాటాలు చేసిన ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ వెల్ఫేర్ బోర్డు హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం లేదని అన్నారు. నెలలో 30 రోజులు



ఆటో నడిపిన కనీసం ఇన్సూరెన్స్ బ్రేక్ చేయించుకోవడానికి కూడా సరిపోయే కిరాయిలు రావడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికుల బాధలను సమస్యలను అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలు కూడా అర్థం చేసుకొని ఈ బందుకు సహకరించాలని నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు, సంతోష్, లక్ష్మణ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నార

## నాగిరెడ్డిని అభినందించిన టీజీఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

యూత్ కాంగ్రెస్ ఎన్నికలో జహీరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నాగిరెడ్డి మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గ ఎన్నిక ఐన మొహమ్మద్ వసీం మరియు సంగారెడ్డి జిల్లా మెదటి ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ఈ సందర్భంగా వారు జహీరాబాద్ పట్టణంలోని టీజీఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాగిరెడ్డి కి మహమ్మద్ వసీం మరియు గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వారికి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ ఛైర్మెన్ మహమ్మద్ తన్వీర్ వారితో పటు యువనాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ మండల్ షేకాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జనార్ధన్ సోదరి మృతి చెందిన విషయం తెలుసుకొని షేకాపూర్ గ్రామంలో వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనార్దన్ సోదరి మృతి పట్ల టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి బాధిత కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో షేకాపూర్ కాంగ్రెస్ నాయకులు షాబుద్దీన్ చెష్మోదిన్ మహమ్మద్ రాఫ్ ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

## మట్టి బాగుంటేనే పంటలు బాగుంటాయి



**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

మట్టి బాగుంటేనే పంటలు బాగుంటాయని డీఎస్ సీనియర్ శాస్త్రవేత్త వరప్రసాద్ అన్నారు. నేల దినోత్సవం సందర్భంగా న్యాల్కల్ మండల్ మటల్ కుంట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు . పంటకు ఎరువును అవసరమైన మెతాదులో వెయ్యాలని చెప్పారు. డిడిఎస్ అద్వర్యంలో ఇప్పటివరకు రెండు వేల మట్టి నమూనాలు సేకరించినట్లు పేర్కొన్నారు .

## పైవంతేన లేఖ కోహిర్ ప్రజలకు తప్పని కష్టాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం మండల కేంద్రమైన పట్టణ సమీపంలో గల దక్షిణ మధ్య రైల్వే ట్రాక్ గేట్ వద్దా పైవంతేన లేకపోవడం వల్ల తీర్వ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కోహిర్ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు స్థానికులు శుక్రవారం ఉదయం తెల్లవారుజామున గెట్ దగ్గర వేచి ఉండవలసి పరిస్థితిని వారు అక్షరం పత్రికతో పంచుకున్నారు . సంబంధిత శాఖ అధికారులు స్పందించి పై వంతెన ఏర్పాటు చేయాలని కోహిర్ మండల ప్రజలు కోరుతున్నారు.

## కుప్పానగర్ లో అంబేద్కర్ వర్ధంతి

- అంబేద్కర్ సేవలు మరువలేనివి
- మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్**

ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ మాట్లాడుతూ... అంటరానితనం హక్కులపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత ముఖ్యమని అందులో ప్రతి ఒక్కరికి హక్కు ఉండాలని ఓటు హక్కుతో ఎవరినైనా ప్రశ్నించవచ్చని అన్నారు. అంబేద్కర్ సేవలు మరువలేనివని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ రామ్, శ్రీధర్, మల్లన్న, వెంకటేశం, సాయి కుమార్, శేఖర్, ప్రేమ్ కుమార్, సమ్మన్న, శివప్ప, దిలీప్, ఎండీ అస్లామ్, ఎండీ బాబర్, శ్రీనివాస్, యాదగిరి, మోహన్, ప్రశాంత్, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి 'ముస్లిం యువతి' వివాహానికి రోటరీ ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :**

నిరుపేద కుటుంబంకు చెందిన ముస్లిం యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం చేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ. 18,000 ఆర్థిక సహకారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి,సభ్యులు బందు.నరసింహ రావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ ని శాలువాతో సత్కరించిన. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :**

భద్రాచల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై,ఈరోజు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన తెల్లం సీతమ్మ ని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాస్,మామిడి పుల్లారావు, భీమవరపు వెంకట్ రెడ్డి , తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 7 రేపు జరిగే ఆటో ల బంద్ ను జయప్రదం చేయండి.

**వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి ఆటో కార్మికుడికి 15 వేలు జీవన భృతి ఇవ్వాలి.**

**ఆటో జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 6 డిసెంబర్/ అక్షరం న్యూస్:**

డిసెంబర్ 7న రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ బంద్ తలపెట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఆటో బంద్ జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు డి వీరన్న, కుమార్ , చంద్ర శేఖర్, మల్లిఖార్జున్ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక కొత్తగూడెం పట్టణంలో ఆటో అడ్డాల వద్ద ప్రచారం నిర్వహించారు . ఆటోలకు పోస్టర్లు, కరపత్రాలు, కార్మికులకు బ్యాడ్జీలు పెడుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు . ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి జాయింట్ యాక్షన్ ఏర్పాటుచేసే ఈ సమ్మె ను కొనసాగిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా కొత్తగూడెం పట్టణంలో రేపు డిసెంబర్ 7న ఆటల బంద్ విజయవంతం చేయాలని ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు .కాంగ్రెస్ పాలనలో సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికీ ఆటో కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో కార్మికులు అనేకమంది రోడ్డున పడ్డారని ఆదాయం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి ప్రత్యామ్నాయ విధానాలు చెప్పకుండా కార్మికుల పొట్టను కొట్టే పని చేసిన కాంగ్రెస్ విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి జీవనభృతి కింద ప్రతి నెల 15 వేల రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు. గృహ లక్ష్మీ పథకం కింద ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలపై దోపిడినీ అరికట్టాలని అన్నారు. ఆటో రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమాన్ని అందేలా చూడాలన్నారు . తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల పోరాటాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రమేష్ రాంబాబు రామ్ కోటి మజీద్ తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో అంబేద్కర్‌కు నివాళు లర్పించిన బీఆర్ ఎస్ శ్రేణులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేటియువతకు ఆదర్శనీయుడని మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా, కళాభిమాని గోపాల్ పాటలు పాడి అందరినీ ఉర్రూతలూగించారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ పద్మారావు, మణికొండ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, సుమన్, ప్రవీణ్, కృపాకర్, మోనేశ్, యాదయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో సమస్యలను కప్పిపుచ్చలేరు

**-విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు**

**-బీఆర్ఎస్ నాయకుడు బంధారపు అజయ్ కుమార్**

**చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 06( అక్షరం న్యూస్ )**

విద్యార్థుల భోజనాలతో చెలగాటమాడితే తస్మాత్ జాగ్రత్త,విద్యార్థులకు పెట్టే ప్రతి రూపాయి భవిష్య తెలంగాణకి పెట్టుబడిగా భావించండి, త్వరలోనే విద్యా సమస్యల పైన కలెక్టరేట్ ముట్టడిస్తాం అని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ నాయకుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాల మరియు రుక్మాపూర్ లో ఉన్నటువంటి మాడల్ స్కూల్, కస్తూరిబా స్కూల భోజన వసతులు విద్యా విధానం అడిగి తెలుసుకోవడం జరిగిందని యువజన విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి నాయకులను లోపలికి అనుమతించకుండా నిర్బంధించడం బాధాకరమని,విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని మళ్లీ ప్రభుత్వానికి నివేదించే విధంగా విద్యార్థి నాయకులకు కృషి చేస్తారని దీని అణిచివేత ధోరణి మానుకోవాలని తెలియజేశారు.గురుకుల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తున్నట్లుగా విద్యార్థి నాయకులు అనుమానించారు. భోజన సౌకర్యం మెరుగుపరుచుకోవాలని సూచించారు.విద్యార్థులపై పెట్టేది పెట్టుబడిగా భావించాలి తప్ప ఖర్చుగా చూడవద్దని సూచించారు.ఇప్పుడు మనం పెట్టే,పెట్టుబడి రేపటి భవిష్యత్తు తెలంగాణకు జ్ఞానాన్ని అందిస్తుందని ఎంతోమంది మేధావులను తెలంగాణకు అందిస్తుందని తెలిపారు. ప్రతి అంశంలో ఖర్చు,రాబడిన చూస్తే తెలంగాణ ముందుకు పోదని తెలిపారు.వారం రోజుల్లో జిల్లా కమిటీతో మాట్లాడి కలెక్టరేట్ ముట్టడికి పిలిపిస్తామని డిఓ కి ఈ సమస్యలన్నీ విన్నవిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు మారం యువరాజ్,,విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోరండ్ల నితీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను కలిసి మాట్లాడతామంటే మీకు పర్మిషన్ లేదని కలెక్టర్ ఎవరిని లోపలికి రాణి వద్దన్నారని ప్రిన్సిపాల్ తెలియజేయడంతో పోలీస్ డిపార్ట్మెంట్ వారు అనుమతి లేనిదే లోపలికి వెళ్లొద్దు అని చెప్పడంతో గేటు వద్దనే సమస్యలు తెలుసుకుని రావడం జరిగిందని అజయ్ అన్నారు.

## బీజేఎంసీలో సానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ ను ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. శుక్రవారం ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను పీరంచెరువు, బతుకమ్మకుంట, హైదర్‌షాకోట్‌లలో నిర్వహించారు. అందులో భాగంగా ఫ్లోటింగ్ డేబ్రిస్, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు సానిటేషన్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పెన్షను, సీఎంపిఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 నవంబర్/ అక్షరం న్యూస్:**

సింగరేణిలో పనిచేస్తున్న రిటైర్ అయిన కార్మికుల పెన్షను మరియు సీఎం పి ఎఫ్ చెల్లింపులలో తీవ్ర జాప్యమవుతున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు ఈరోజు కొత్తగూడెం లోని సీఎం పిఎఫ్ కార్యాలయంలో వాటికి సంబంధించిన అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని మెమోరండంను కొత్తగూడెం రీజియన్ని సీఎం పీఎం అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి కనకమ్మ గారికి ఇస్తూ రిటైర్డ్ కార్మికులు 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన పెన్షన్ ఏరియర్స్ మరియు కొత్త పెన్షన్ చెల్లింపు, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ చెల్లి%శీ%చక పోవడం వల్ల సింగరేణి వ్యాపితంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షనర్ చనిపోతే వారికి సంబంధించిన పెన్షన్ పొందటానికి గతంలో ఉన్న వెసులుబాటు కంటే కొత్తగా విధించిన నిబంధనల వల్ల తీవ్ర జాప్యం పెన్షన్ చెల్లింపులో జరుగుతున్నదని ఈ నిబంధనలు సరికావని గతంలో బ్యాంకులో సర్వైవర్ పెన్షనర్ ద్వారా బ్యాంకులో ఎకౌంటు మార్చి నా తర్వాత డెత్ సర్టిఫికెట్ ఇస్తే ఆటోమేటిగ్గా పెన్షన్ వచ్చే సిస్టాన్ని మార్చి మైను అధికారి సంతకం తో పాటు ఇద్దరు గెజిటెడ్ సంతకాలు మరియు బ్యాంకు అధికారుల సంతకాలు చేయిస్తేనే పెన్షన్ ఇచ్చే పద్ధతి వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనిని వెంటనే సవరించాలని సీఎం పి ఎఫ్ పెన్షన్ మొత్తం వివరాలు ఆన్లైన్లో చేసినందువల్ల ఇలాంటి ఇబ్బందులకు గురి చేయటం సరికాదని ఆయన పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ సిఎం పిఎఫ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఒక నెలలో పేమెంట్ చేయాల్సింది పోయి నెలల తరబడి తిప్పటం సరైన పద్ధతి కాదని ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు రాష్ట్ర కోశాధికారి వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన మణికొండ బీఆర్ ఎస్ నాయకులు





రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన స్ఫూర్తితో పార్టీబలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా మణికొండ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ స్థితిగతులను ఎమ్మెల్సీ కవితకు వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత వారికి బీఆర్ ఎస్ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ..బీఆర్ ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకత్వంపట్ల ప్రజలు విసిగిపోయారని, ప్రజలకు కాంగ్రెస్ మోసాల గురించి వివరిస్తూ బీఆర్ ఎస్ బలోపేతానికి శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి, రాష్ట్ర నాయకురాలు డాక్టర్ కీర్తి లతా గౌడ్, ఉపేందర్నాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, విజయలక్ష్మి, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరీఫ్, దిలీప్, ఆరీఫ్ మొహమ్మద్, రామ సుబ్బా రెడ్డి, ప్రవీణ్, సుమన్, కృపాకర్, రఫీక్, టైగర్ రేఖ, సుజాత, మంజు, భాను, రమ్య, మోనేశ్, తిరుపతి, అశోక్, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :**

భారత రాజ్యాంగం పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యంపై దాడి పెరిగిందని అన్నారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన రాజ్యాంగపరమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అండతో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మతోన్మాదులు, మనువాదులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరలిజాన్ని ధ్వంసం చేస్తుందని విమర్శించారు. ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం రాజ్యాంగం పటిష్టంగా అమలు చేయాలని అందుకు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరు పై ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై. వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు కోదాడ శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవీఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అనర్థాలపై నేడు అవగాహన సదస్సు

**- చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో సదస్సు**

**చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 06 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నేడు (శనివారం ) గంజాయి అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం 10 గంటలకు చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాల బారిన పడితే కలిగే అనర్థాలపై ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పలు కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. పాఠశాల విద్యార్థుల ర్యాలీ ఉంటుందని, అలాగే ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి రాకకై కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఏర్పాట్లు

**- పరిశీలిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి. ప్రకాష్ రెడ్డి**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**

సంగెం, గీసుకొండ మండలలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ ఆవరణలో శనివారం నిర్వహించే సభకి పరిశ్రమలు మరియు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా వచ్చేయుచున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నాడు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ ప్రాంగణంలో నిర్వహించే సభకు సంబందించిన ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పలు సూచనలు చేశారు.అనంతరం సభ సమావేశం వద్ద ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు.టెక్స్టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నమని, అనంతరం కాకతీయ టెక్స్టైల్ పార్క్ ను గౌ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు సందర్శిస్తారని, అందుకు సంబంధిత చేయవలసిన ఏర్పాట్ల పై రివ్యూ మీటింగ్ ఏర్పాట్ల నిర్వహణ పై, తదితర అంశాలపై చర్చించనున్నారని తెలిపారు.ఇందుకు పరకాల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శనీయుడని పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కోకాపేట్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్ రెడ్డి అంబేడ్కర్ కు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. మన రాజ్యాంగ నిర్వాణంలో అంబేడ్కర్ వేసిన ముద్ర మరువలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ దుర్గేష్ యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ కు నివాళులర్పించిన మైలార్ దేవ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని మైలార్ దేవ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు.



# డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభం

### – జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -06 అక్షరం న్యూస్**

డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిక్షయ్ శిబిరం కార్యక్రమం 100 రోజుల పాటు జరుగుతుందని, టీబి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, హాని కలిగే అవకాశం గల ప్రజలకు పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి కేసులను నిర్ధారిస్తామని, పోషకాహారం సహాయంతో వివిధ రకాల సేవలు అమలు చేస్తూ క్షయ వ్యాది గ్రస్తుల మరణాలను తగ్గించడం, క్షయ వ్యాది గ్రస్తుల కుటుంబీకులకు, హెచ్.ఐ.వి కలవారికి, హాని కలిగే సమూహం లోని ప్రజలకు ముందస్తు టి.బి. చికిత్స అందించి క్షయ వ్యాదిని నివారించేందుకు నిక్షయ్ శిబిరం కార్యక్రమం దృష్టి సారిస్తుందని అన్నారు.టి.బి. వ్యాధికి కేవలం దగ్గు ఒక్కటే లక్షణం కాదని , తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, చాతీలో నొప్పి, జ్వరం ,బరువు తగ్గడం, ఏదైనా శరీర బాగంలో గుల్లలు (వాపు రావడం) ,రాత్రిపూట చెమటలు, అలసట / నీరసం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు వంటి పలు లక్షణాలు ఉంటాయని తెలిపారు.ఇదివరకు టి.బి. సోకి తగ్గిన వారు, క్షయ వ్యాది సోకిన వారి కుటుంబ సభ్యులు ,పోషకాహార లోపం గలవారు ,మధు మేహం గల వారు ,హెచ్.ఐ.వి సోకిన వారు, 60 సంవత్సరాల పైబడిన వయస్సు గల వారు క్షయ వ్యాధి సోకేందుకు హై రిస్క్ గ్రూపులుగా గుర్తిస్తామని తెలిపారు. నిక్షయ శిబిరంలో హై రిస్క్ సమూహాలను 100 శాతం ఎక్స్-రే, నాట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో హెచ్. ఐ.వి., అసాంక్రామిక వ్యాదులు, పొగాకు అలవాటు మాను వారు, క్యాన్సర్ మరియు మధు మేహం, లాంటి వారికి పరీక్షించే ప్రత్యేకమైన అవుట్ పెషెంట్ లకు వంద శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తామని, గ్రామాల వారిగా తిరుగుతూ టి.బి. లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఎక్స్-రే ద్వారా టి.బి. వ్యాదిని నిర్ధారించి మందులు పంపిణీ చేస్తామని, ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రాలలో, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిలలో , మెడికల్ కళాశాలలో ఒ.పి.లో 10 శాతం టి.బి. పరీక్షలు నిర్వహించబడును , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒ.పి.డి. లో 5 శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో టి.బి. చాంపియన్స్, స్వచ్ఛంద సంస్థలు మరియు నిక్షయ్ మిత్రలు పాల్గొనడం జరుగుతుందని,ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, ప్రజలు బాగసౌమ్యులై టి.బి. రహిత జిల్లాను చేయుటకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.




---

# బిఆర్ఎస్ మాజీ మంత్రుల అరెస్ట్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కొప్పుల

### కాంగ్రెస్ పాలనలో హరీష్ రావు జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల కక్షపూరిత అరెస్టులు
### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే అరెస్టు లా
### గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై ప్రశ్నిస్తే అరెస్టులు కేసుల
### ప్రధాన ప్రతిపక్షం గా ప్రభుత్వ చేస్తున్న తప్పులపై నిలదీస్తే కేసుల అని మాజీ మంత్రి మండిపాటు

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 05 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం లో ప్రశ్నించే గొంతు లేకుండా చేయాలనేదే రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రా అని ఈ కుట్రలో భాగంగానే తెలంగాణలో మాజీ మంత్రులు హరీష్ రావు జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకుల అరెస్ట్ లు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు ఏడాది పాలనలో హామీలను విస్మరించిందని అభివృద్ధి లేకపోగా తెలంగాణ ఆగమైందన్నారు లగచర్లలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని చెప్పిన రైతులపై అక్రమంగా కాంగ్రెస్ సర్కారు కేసులు బనాయించి జైలుకు



పంపిందన్నారు రాష్ట్రంలో అప్రజాస్వామికం పాలనా కొనసాగుతున్నదని అన్నారు కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదని ప్రతీకార పాలనగా అని అన్నారు ఇందుకేనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నాదని ప్రశ్నించారు మాజీ మంత్రులు హరీష్ రావు జగదీష్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం అని తక్షణమే వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

## విజయవంతంగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర

### రెండు బృందాలుగా ఏర్పడి 108 ప్రాంతాలలో కార్యక్రమాల పూర్తి
### ప్రతి బృందం రోజుకు 3 గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -06 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర విజయవంతంగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి, జూలపల్లి ,సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి, మంథని ముత్తారం, కమాన్ పూర్, మంథని, పాలకుర్తి, అంతర్గం , ధర్మారం మండలాల్లో, పెద్దపల్లి మున్సిపాలిటీ, మంథని మున్సిపాలిటీ రామగుండం కార్పొరేషన్ , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుంది.జిల్లాలో ఇప్పటి వరకు ప్రజాపాలన కళా యాత్ర తెలంగాణ సాంస్కృతిక సారథి రెండు బృందాల ద్వారా 108 ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వం లక్ష్యాలు, రైతు బాగు కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళలను కోటీశ్వరుల్ని చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

## పుట్టుపంచలకార్యక్రమంలోపాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 6/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని5వవార్డు గండి మాసానిపల్లి గ్రామాని కి చెందిన తలారి సతీష్ పట్టణ కాంగ్రెస్ పా ర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారులు (కవల పి ల్లలకు) పుట్టుపంచలు కార్యక్రమం శుక్రవా రంఘనంగానిర్వహించారుఈ కార్యక్రమాని కిమాజీమున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణహాజరైచిన్నారులనుఆశీర్వ దించారుఈకార్యక్రమంలో ఆయనతోపా టుమాజీ జెడ్పిటిసిసామెల్ తిమ్మారెడ్డి మా జీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సొసైటీ మాజీ చై ర్మన్ బొండ్ల సాయిలునియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజహర్ ఖాద్రి పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావుకి జిల్లా పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కి ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ కి మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకి దుద్దిల్ల శీను బాబుకు అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు

### ... ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -06 అక్షరం న్యూస్,**

భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు.శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరిక రాజేశం అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్ ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అభినందించిన తుల మనోహర్ రావు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్**

ప్రజల విలక్షణ తీర్పు కు యేడాదిలో ఫలితం సాగునీటి సమస్య శాశ్వత పరిష్కార రైతు వర ప్రదాయని పత్తిపాక రిజర్వాయరు తో పాటు పెద్దపల్లి బైపాస్ చిరకాల స్వప్నం బస్సు డిపో ఆసుపత్రి అబ్ గ్రేడ్ కాల్వ శ్రీంపూర్ పొత్కపల్లి రహదారి నిర్మాణం తదితర నియెరీజకవర్గ అభివృద్ధి పనులకు వేయ్యి కోట్లకు పైగా నిధులు సాధించిన అభివృద్ధి చరిత్ర కారుడు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావుని శాలువాతో సత్కరించి అభినందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు

## తుర్కపల్లి లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జోగెల్లి నాగరాజు ఆధ్వర్యం లో బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడి ఆశయాలను స్మరించుకుంటూ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రశంసించారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ రాసినా ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కాశోల్ల దుర్గాప్రసాద్, అంకని ఎల్లం, రంజిత్, లింగయ్య, ప్రభుదాస్, మచ్చ లింగం, మధు, నర్సింగం, ఎల్లయ్య,జెల్ల ఎల్ల%శీ%, ఎనగందుల రాములు, కర్రోళ్ల చిన్న బాలయ్య, బాయికాడి బాలనర్సు, చింతకింది అంజయ్య, మల్యాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

### ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండి పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళతారని సమాచారం తో ముందస్తు గా శుక్రవారం ఉదయం ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, మండల యుత్ అధ్యక్షుడు శీలం స్వామిలను ముందస్తుగా అక్రమ అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో బీ సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజ్యాం గ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు.భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారుఎన్ని రోజులు బ్రతికామన్నదికాదు, ఎంత గొప్పగా బ్రతికామన్నది ముఖ్యం. దానికి నిలువత్తూ నిదర్శనంఅని . భారత రాజ్యాంగ కర్త బడుగు, బలహీన వర్గాల దిక్సూచి డా బి ఆర్ అంబేద్కర్ అన్నారు ఈ కార్యక్రమం లో స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఏడాదిలో పెద్దపల్లికి రూ. వెయ్యి కోట్లు నిధులు

**– పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం – అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట**

**– సిఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు – ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 6 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అలాగే తాను ఎమ్మెల్యే గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏడాదిలో పెద్దపల్లి నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయించానని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు వర ప్రధాయనిగా నిలవబోయే పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ పనుల కోసం రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సుమారు 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అలాగే పెద్దపల్లి వాంఛ రూ. 82 కోట్ల రూపాయలు బైపాస్ రోడ్డు, కోర్టు భవనానికి రూ.81 కోట్లు మరియు ఓదెల మండలం రూపు నారాయణపేట మానేరు హై లెవెల్ వంతెన కోసం 80 కోట్ల రూపాయలు మంజూరు చెపించానని అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు రూ. 51 కోట్ల రూపాయల నిధులతో అప్గ్రేడ్ చెపించడం జరిగిందని రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా స్వశక్తి భవనం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ నూతన భవనానికి రూ. 5 కోట్లతో మంజూరు చేశామని పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 51.14 కోట్లు, రోడ్లు మరియు భవనాల శాఖ నుండి 301.34 కోట్లు, పెద్దపల్లి మున్సిపల్ కు 77.86 కోట్లు, సుల్తానాబాద్ మున్సిపల్ కు 31.53 కోట్లు, విద్యుత్ శాఖ ద్వారా 25.89 కోట్లు, వ్యవసాయ శాఖ ద్వారా 33,706 రైతులకు గాను 243.80 కోట్లు రుణమాఫీ చేశామని, రైతు బీమా తో 209 మరణించిన రైతు కుటుంబాలకు 10.95 కోట్లు, ఈరోజు వరకు సన్న రకాల వడ్ల రైతులు 10,488 రైతులకు 35.33 కోట్ల రూపాయలు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని వ్యవసాయ మార్కెట్ల గిడ్డంగులకు 1.81 కోట్లు, నీటిపారుదల శాఖ ద్వారా మంచి నీటి సరఫరా కు 2.06 కోట్ల రూపాయలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి సహకారాలతో అలాగే గౌరవ జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చొరవతో మంజూరు చెపించానని ప్రకటించారు. అలాగే నూతనంగా ఎలిగేడు పోలీసు స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీసు స్టేషన్ తో పాటు మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరు చేపించానని తెలిపారు. రానున్న నాలుగేళ్లలోపు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లాలోని చివరి ఆయకట్టు భూములకు సాగు నీరందిస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్, ధర్మపురి, చొప్పదండి, రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో 2లక్షల 40 వేల ఎకరాలు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే సస్య శ్యామలమవుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల వరకు రైతు రుణ మాఫీతో 80 శాతం మందికి ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 3500 మంది సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా, 2వేల మందికి పైగా రూ. 9.5కోట్లను మంజూరు చేసి పంపిణీ చేసినట్లు, 140 మందికి వివిధ ఆస్పత్రుల్లో వైద్య ఖర్చుల కోసం ఎల్ఓసీలు ఇప్పించానని తెలిపారు. 1309 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 13.10 కోట్లు, 300 పేద విద్యార్థులకు గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్పై గతంలో పదేళ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం జూటా మాటలు చెప్పి రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లికి చుక్క నీరైనా సాగు నీరందించారా.. ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్



చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు 40శాతం మెస్ ఛార్జీలను పంచామన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తూ.. ఉద్యోగాలు కల్పించామని, ఏడాది కాలంలో 61వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కిందన్నారు. రానున్న నాలుగేళ్ల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందు వరసలో నిలుపుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి గారు పాల్గొన్న యువ వికాసం విజయోత్సవ సభ విజయవంతం పట్ల విజయోత్సవ సభ విజయవంతంలో పాలుపంచుకున్న జిల్లా, నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు, జిల్లాలోని ప్రజలకు ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబుల సహకారంతో గతంలో ఏ ప్రజాప్రతినిధి చేయని విధంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియాకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ నాయకులు బుషనవేని సురేశ్ గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, సందనవేని రాజేందర్ యాదవ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, సింగిల్ విండో చైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం కొండ పూర్ గ్రామం లో ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి పురోహితుల ఆధ్వర్యంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో భూమి పూజ చేశారు. ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మానం కొరకు బొత్త రవి -బాబాయి దంపతులు రు 40లక్షల రూపాయల తో ముందుకు రావడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారుస్వామి వారి ఆశీస్సు లతో ఈ ప్రాంత ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. హనుమాన్ కమిటీ చైర్మన్ నారోజు మహేష్ చారి. శివాలయ కమిటీ చైర్మన్ సర్దని నందము. మాజీ ఎంపీటీసీలు. మాజీ సర్పంచులు.గ్రామ కుల సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రం లో. కాంపల్లి శ్రీనివాస్, జంగా భూమా రాజు ఆధ్వర్యంలో. ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు.అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారుసమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు . భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మహా మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు ఆంజగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య.ఓరుగంటి తిరుపతి. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ శరయ్య, చేవుల మల్లేశం,బాలసాని శ్రీనివాస్. కొండయ్య. తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డుకు సురేష్ ఎంపిక...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, డిసెంబర్ 06: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డుకు రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు , సమత ఫౌండేషన్ సభ్యుడు ముడిమడుగుల సురేష్ ఎంపికయ్యారు. డిసెంబర్ 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు పోరాటం చేయాలి

**ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్**

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్**

దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయడమే కాదు అంబేద్కర్ ఆలోచనలు ఆశయ సాధన కోసం కూడా పోరాటం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాదాన్ని తగలబెట్టారని అందుకు ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని రచించారని అటువంటి రాజ్యాంగానికి నేడు భారతదేశంలో ప్రమాదం ఏర్పడిందని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యతిరేకించిన మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు దానివల్ల భారతదేశంలోని దళితులు గిరిజనులు ఆదివాసుల హక్కులు హరించకపోయే ప్రమాదం ఉందని అన్నారు దేశంలోని దళితులు గిరిజనుల ఐక్యత కోసం దళిత గిరిజన జర్నలిస్టులు కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కూడా పోరాటం చేయాలని అందుకోసం దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు



ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నూరి అంజి పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండం సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్..

**తెలంగాణ ప్లాంట్ లో కోల్ భవన్ ప్రారంభం**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపెల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం తెలంగాణ పవర్ ప్రాజెక్టులను శుక్రవారం ఎన్ టి పి సి డైరెక్టర్ ఆపరేషన్ రవీంద్ర కుమార్ సందర్శించారు. ఆయనకు విఐపి అతిథి గృహం వద్ద రామగుండం ఎన్ టి పి సి ఆర్ ఈ డి కేదార్ రంజన్ పాండు స్వాగతం పలికారు. అధికారులు అందజేశారు. అనంతరం ఆయన తెలంగాణ పవర్ ప్లాంట్ లోని కోల్ భవన్ ప్రారంభించారు.40 సంవత్సరాల రామగుండం ప్లాంట్ చరిత్రను వివరించే హెరిటేజ్ సెంటర్ ఆఫ్ రామగుండం %౮% తెలంగాణా ను ప్రారంభోత్సవం చేశారు.తరువాత, డైరెక్టర్ (ఆపరేషన్స్)తో యంగ్ ఎగ్జిక్యూటివ్స్ తో జిఎం




కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఎన్టిపిసి లక్ష్యాలను ఉద్దేశాలను వివరిస్తూ దేశ ఆర్థిక ప్రగతి కోసం విద్యుత్తు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అనంతరం గుర్తింపు యూనియన్ మజ్దూర్ యూనియన్, అధికారుల సంఘం నియర్ తో వేరువేరుగా సమావేశం అయ్యారు. రాబోయే కాలంలోఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో ఆర్ఈడి కేదార్ రంజన్ పాండు, (సౌత్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్ ఏకే మనోహర్, మరియు దక్షిణ ప్రాంతానికి చెందిన ఇతర ప్రముఖులు, జనరల్ మేనేజర్లు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఘనంగా డా. బీ. ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం



**-ముఖ్య అతిధిగా హాజరు అయిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**-అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కదారి గంగారాజుల**
**-ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం**

**చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కదారి గంగారాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిదిగా హాజరు అయిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డా. బీ. ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన, అన్ని వర్గాల సంక్షేమము కొరకు కృషి చేశారని, ఆయన కర్తవ్యాలను రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు ఈ తరం యువతి, యువకులు ముందుకు తీసుకుపోవాల్సి ఉందని, ఈ పోరాటం నిరంతరం కొనసాగుతూ ఉండాల్సిందే అని ఎమ్మెల్యే అన్నారు.

అంబేద్కర్ చివరి రోజుల్లో జరిగిన ముఖ్య సంఘటనలలో 1956 అక్టోబర్ 14 న నాగపూర్ లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధము స్వీకరించారని, నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక, వారంతా బౌద్ధులు గనుక,తాను బౌద్ధం స్వీకరించడానికి నాగపూర్ ఎన్నుకున్నానని ఆయన ప్రకటించారని, అంతే గాని నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక వారి ప్రాముఖ్యం తగ్గించడానికి తాను ఆ పట్టణాన్ని ఎన్నుకోలేదని, అయితే ఆ తరువాత 52 రోజులకే డిసెంబర్ 6 రోజున అంబేద్కర్ కన్నుమూశారని,ఆయన మరణము వెనుక ఒక కుట్ర ఉంది అని ఆయన మరణించిన నాటి నుండి నేటిదాకా ఆరోపణ ఉందని,ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం గాని, ఇటు ఆరోపణలు ఎదుర్కొన్న వర్గాలు గాని ఆధారాలు, వివరణలు ప్రజల ముందు పెట్టలేదని, ఆ రోజుల్లో జీవించి ఉన్న ఈవీఆర్ పెరియార్ తన వార్త పత్రిక విడుదలై లో డాక్టర్ అంబేద్కర్ చనిపోయారని అకస్మాత్తుగా ప్రకటించడం, వెనుక ఏదో కుట్ర ఉందని నాకు అనిపిస్తుంది అని, నేను బలంగా నమ్ముతున్నాను అంటూ చాలా వివరంగా పెరియార్ రాశారని, తన తండ్రికి విషమిచ్చి తెలియకుండా చంపేశారని స్వయన అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ ఒక అభిప్రాయం వెలిబుచ్చాడని, అంబేద్కర్ అభిమానులంతా యశ్వంత్ ను బలపరిచారని, అంబేద్కర్ మరణ వార్త ఈ దేశ ప్రజలకు అనుమానస్పదమైన వార్త అయిందని, అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ నాటి ప్రధాని నివాసం ముందు నిరసన వ్యక్తం చేశాడు , ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు నాటి ప్రధాని నెహ్రూ స్పందించి నిజానిర్ధారణ కమిటీ నియమించారని . తాజాగా ఈ మధ్య 2021 జనవరి 26 నాడు నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ముందు అంబేద్కర్ ఎలా చనిపోయారో తేటతెల్లం చేయాలని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగిందని ఈయొక్క నిరసనకు జనవరి 26 ను ఎందుకు ఎంచుకున్నారు అంటే ఆ తేదీన అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది గనుక వారి పాత్ర లేకపోతే జనం వెళ్లి వారి కార్యాలయం ముందు ఎందుకు నిరసన ప్రదర్శిస్తారు? అర్థం చేసుకోవలసిన విషయమని, అంబేద్కర్ ది సహజ మరణమా? లేక హత్యనా అనేది ఆ రోజుల్లో బయటకు రాలేదని వక్తలు మాట్లాడడం జరిగిందని వక్తలు అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, తహసీల్దారర్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్,ఎంపీడీవో వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మయ్య, వడ్లూరి లచ్చయ్య, తోడేటి దేవిడ్, అంబేద్కర్ సంఘం మండల సెక్రటరీ అరవింద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు, టీఆర్ఎస్ నాయకులు మాచర్ల వినయ్, కాంగ్రెస్ నాయకులు పెరు మాండ్ల గంగయ్య,తోడేటి దేవిడ్, మునిగాల సుధాకర్ గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, గాదం రాజా మల్లయ్య, కల్లెపెల్లి కనకయ్య , కదారి రాజలింగం, దినకర్, నర్సింగరావు, కదారి శంకర్, ప్రభాకర్, చంద్రయ్య,వడ్లూరి నరేష్,స్వరూప,రజాక్,జహంగీర్, అజయ్,నవీన్,క్రాంతి, శ్రీకాంత్, భీమరాజు, హరీష్, నరేష్,అనిల్, హరీష్, అభిషేక్, రాజశేఖర్, బాబు, సాయి, శ్రీనివాస్, విద్యాసాగర్, అంబేద్కర్ సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బీ. ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం

**-ముఖ్య అతిధిగా హాజరు అయిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కదారి గంగారాజుల**
**ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం**



**చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కదారి గంగారాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిదిగా హాజరు అయిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డా. బీ. ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన, అన్ని వర్గాల సంక్షేమము కొరకు కృషి చేశారని, ఆయన కర్తవ్యాలను రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు ఈ తరం యువతి, యువకులు ముందుకు తీసుకుపోవాల్సి ఉందని, ఈ పోరాటం నిరంతరం కొనసాగుతూ ఉండాల్సిందే అని ఎమ్మెల్యే అన్నారు. అంబేద్కర్ చివరి రోజుల్లో జరిగిన ముఖ్య సంఘటనలలో 1956 అక్టోబర్ 14 న నాగపూర్ లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధము స్వీకరించారని, నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక, వారంతా బౌద్ధులు గనుక,తాను బౌద్ధం స్వీకరించడానికి నాగపూర్ ఎన్నుకున్నానని ఆయన ప్రకటించారని, అంతే గాని నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక వారి ప్రాభల్యాన్ని తగ్గించటానికి తాను ఆ పట్టణాన్ని ఎన్నుకోలేదని అంబేద్కర్ అన్నారని వక్తలు అన్నారు.
ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, తహసీల్దారర్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్,ఎంపీడీవో వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మయ్య, వడ్లూరి లచ్చయ్య, తోడేటి దేవిడ్, అంబేద్కర్ సంఘం మండల సెక్రటరీ అరవింద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు, టీఆర్ఎస్ నాయకులు మాచర్ల వినయ్, కాంగ్రెస్ నాయకులు పెరు మాండ్ల గంగయ్య,తోడేటి దేవిడ్, మునిగాల సుధాకర్ గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, గాదం రాజా మల్లయ్య, కల్లెపెల్లి కనకయ్య , కదారి రాజలింగం, దినకర్, నర్సింగరావు, కదారి శంకర్, ప్రభాకర్, చంద్రయ్య,వడ్లూరి నరేష్,స్వరూప,రజాక్,జహంగీర్, అజయ్,నవీన్,క్రాంతి, శ్రీకాంత్, భీమరాజు, హరీష్, నరేష్,అనిల్, హరీష్, అభిషేక్, రాజశేఖర్, బాబు, సాయి, శ్రీనివాస్, విద్యాసాగర్, అంబేద్కర్ సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.


# సి ఎం ను విమర్శించే స్థాయి జిల్లా బీ ఆర్ ఎస్ నేతలకు లేదు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెండ్డిని విమర్శించే స్థాయి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలు లేదని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆ పార్టీకార్యాలయం లో పత్రిక సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వ్యక్తిగత దూషణలకు వెల్లితే తగిన గుణపాఠం తప్పదని రాజన్న సిరిసిల్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యను హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం పదవిలేకున్న నిరంతరం శ్రమిస్తున్న కేకే మహేందర్ రెడ్డినపై గులాబీ నేతలు విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని హెచ్చరించారు . ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ చర్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాయకులు ఎల్లగౌడ్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, భాను, మహేందర్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**మహబూబాబాద్ బ్యూరో**
**అక్షరం న్యూస్ డిసెంబర్ 6.**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న భారత తొలి న్యాయశాఖ మంత్రి బాబా సాహెబ్ అంబేద్కర్ అని సీనియర్ న్యాయవాది, న్యాయవాద జిల్లా కన్వీనర్ తుంపిల్ల శ్రీనివాస్, న్యాయవాదులు ప్రభాకర్ రెడ్డి, దర్శనం రామకృష్ణ, సిద్ధులు కొనియాడారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బహుజన అనగారిన వర్గాల ఆశాజ్యోతి,దళిత బహుజనుల కోసం తన జీవితాన్ని కుటుంబాన్ని త్యాగమయం చేసినటువంటి ఒక గొప్ప మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ప్రపంచ మేధావి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి గొప్ప మహానేత ఒక తత్వవేత్త భారతదేశ మొదటి యూనియన్ లా మినిస్టర్, న్యాయవాది, రాజకీయవేత, రచయిత అనికొనియాడారు.భారతదేశంలో అణగారిన వర్గాల పక్షాన అంటరానితనంపై కుల వివక్షత పై సామాజిక రాజకీయ సాంస్కృతిక హక్కుల కోసం తను జీవితకాలం పోరాడి అణగారిన వర్గాల ప్రజలకు చట్టబద్ధంగా హక్కులను సాధించినటువంటి మహానేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విశ్వ, భూక్యా మోహన్,బట్టు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల పితామహుడు అంబేద్కర్

**అంబేద్కర్ ఆశలను కొనసాగించడమే నిజమైన నివాళి... అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు.**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 6.**



సకల జనుల పితామహుడు బాబాసాహెబ్ భారతరత్న అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న లు అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలను కొనసాగించడమే నిజమైన నివాళి అని కొనియాడారు. సకల జనులు నేడు స్వేచ్ఛ వాతావరణం లో జీవిస్తున్నారంటే నాడు అంబేద్కర్ చేసిన త్యాగాల ఫలితమేనని అన్నారు. ప్రపంచ మేధావి, అనేక దేశాలకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆదర్శంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లే నేడు రిజర్వేషన్ల ఫలాలు పొంది రాజకీయంగా, సామాజికంగా, ఉద్యోగపరముగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు అంటే వారి పెట్టిన బిక్షనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అంబేద్కర్ కొందరికి మాత్రమే కాకుండా అందరూ అని చూపుల మార్గంలో పైనించినప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్, అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి రాజేష్, బూర్గుల ప్రభాకర్, శ్రీనివాస్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండ్ర ఎల్లయ్య, సిరపురపు వీరన్న, పుచ్చకాయల రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -06(అక్షరం న్యూస్ )**






ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తు విలేజ్ పోలీస్ అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించలని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది కి సూచించారు శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలు,5ఎస్ అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేసి,పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి పలు సూచనలు చేసి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్థించాలనిఅన్నారు.,పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలు,మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాపా రస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ అధికారుల, సిబ్బంది పని తీరు భేషుగ్గా ఉందని కితాబిచ్చారు.అనంతరం పాత్రికేయుల తో మాట్లాడుతూ డ్రగ్స్ విక్రయించే, సేవించే వారి సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలని సూచించారు. పిల్లల తల్లి తండ్రులు వారిపై దృష్టి సారించాలని అన్నారు ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. అందరం కలసి కట్టుగా డ్రగ్స్ నిర్మూలన కు కృషి చేద్దాం అని పిలుపు నిచ్చారు అనంతరం స్టేషన్ పరిధిలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు,మరియు యువతకు స్పోర్ట్స్ టీ షర్ట్ లు అందించారు ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# అండర్ 14 ఇయర్స్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అడవిదేవులపల్లి యువకుడు ఎంపిక



**నల్గొండ/ అడవిదేవులపల్లి/ డిసెంబర్ 6/ అక్షరం టౌన్ న్యూస్:**
నిడమనూరు మైనార్టీ గురుకులకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి వీరబోయిన శ్రీహరి గత నెల 7,8,9 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగినటువంటి అండర్ 14 ఇయర్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 9, 10,11, 12 తేదీల్లో మహారాష్ట్రలో జరగబోయే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది దీనికి స్కూల్ ప్రిన్సిపల్ పాశం వెంకట్ రెడ్డి పిఈటీ కోటేష్ మరియు అడవిదేవులపల్లి గ్రామ పెద్దలు వీరబోయిన శ్రీహరిని అభినందించడం జరిగినది...

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్

## బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా.బీ.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.06/ అక్షరం న్యూస్:** అంబేద్కర్ స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు పోరాడుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ సమసమాజ స్థాపకుడు,బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త, న్యాయకోవిధుడనీ, అంటరానితనం, కులవివక్షలపై అలుపె రుగని పోరు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియా డారు. భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్ళు కూడా తాగే పరిస్థితి లేని, మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం, ఉన్నతమైన పదవులలో ఉంచడంకోసం తాను నిలువునా కొవ్వత్తిలా కరుగుతూ అణగారిన వర్గాలను అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కు సాధించి మన



విలువను పెంచిన మహనీయుడని, తన చదువును, జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి అంకితం చేశారని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలకు రక్షాకవచమని,రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయక మన్నారు. ఆయన ఆశయాలను సాధించడం, ఆయన ఆలోచనా విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యం అని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, కనకరాజు, ఈసం మురళి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచనలో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.06/అక్షరం న్యూస్:** అక్టోబర్ 21 పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన పోలీస్ అధికారులు ,సిబ్బంది మరియు విద్యార్థులకు శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. కేటగిరీల వారీగా నిర్వహించిన ఈ వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతగా ఎంపిక చేయడం జరిగింది.ఎస్సై మరియు ఆ పై స్థాయి అధికారులకు ఇచ్చిన అంశంలో మొదటి బహుమతి అన్నపురెడ్డిపల్లి ఎస్.ఐ చంద్రశేఖర్, రెండో బహుమతి షీ టీమ్ ఆర్.ఎస్.ఐ రమాదేవి, మూడో బహుమతిని ఆర్.ఎస్.ఐ జగన్మోహనాచారీ లు గెలుచుకున్నారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు ఇచ్చిన అంశంలో డిసి.ఆర్.బి లో ఏఎస్ఐ గా పని చేస్తున్న రఘురాములు మొదటి బహుమతిని, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామ్ దాస్ రెండో బహుమతిని, టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్ రావ్ మూడో బహుమతిని




గెలుచుకోవడం జరిగింది. విద్యార్థిని,విద్యార్థులకు ఇచ్చిన అంశంలో కొత్తగూడెం పట్టణంలోని శ్రీ ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న శ్రీ కారుణ్య మొదటి బహుమతిని, పాల్వంచలోని శ్రీ సాయి స్ఫూర్తి డీఏవీ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న యువతేశ్వరి రెండో బహుమతిని గెలుచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలలో జిల్లా నుండి విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈరోజు అందుబాటులో ఉన్న విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు.


## కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కరం

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్.** కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కారంగా మున్సిపల్ పనిచేస్తుందని చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వివిధ వ్యర్థ పదార్థాలను తొలగించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటారని తద్వారా కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగానే మున్సిపల్ కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సింధుజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏ.ఎన్.ఎం.లు శారద, రమ, సరస్వతి, ఆశ వర్కర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాభారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ వర్ధంతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 06 :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు పలువురు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారజోడు రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల పాలిట ప్రత్యక్ష దైవమని, ఆయన ఆశయ సాధన కోసం అందరం అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి. బాషుమియా, మేకల నరేందర్, కడారి నగేష్, లోనే శ్రావణ్ కుమార్, కడారి రవి. ఎంఆర్పీఎస్ నాయకులు కొయ్యడ మల్లేష్, సుధాకర్, కుమార్, టీడీపీ నాయకులు ఎడ్ల మల్లేష్, బొక్క రాంచం ద్రయ్య, కొంగరి నర్సింగ రావు, బీఎస్ఆర్ కె ఎస్ రాష్ట్ర నాయకుడు రాసమల్ల కొంరయ్య, కడారి శ్రీనివాస్, మారపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కు ఘన నివాళులు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్.** భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఓదెల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి గంట రాములు యాదవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో అన్ని వర్గాలు ముందుండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడిగా ఉన్నారని, అలాంటి మహానీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అట్టడుగు వర్గాలు కృషి చేయాలని, ఆయన మార్గంలో పయనించాలని సూచించారు. రానున్న రోజుల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని గంట రాములు యాదవ్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్.** సుల్తానాబాద్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలకు గైర్హాజరు అవుతున్న విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తి నెలకొల్పి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం లో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన, కళాశాల అభివృద్ధి వివిధ అంశాల మీద చర్చించి సరైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి శీలం శంకర్, ఎం.పీ.టీ.సీ, సీనియర్ అధ్యాపకులు శ్రీధర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సంక్షేమానికి అండగా ఉంటాం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరంలో డిసెంబర్ 6.** హెూంగార్డుల సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉంటామని జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. 62వ హెూంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ కేక్ కట్ చేశారు. జిల్లా హెూంగార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జన్ను జంపయ్య, కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో %ఋూ% విజయ ప్రతాప్ ఆదేశానుసారం హెూంగార్డ్స్ విభాగపు ఆర్ఐ %జన% .భాస్కర్ సారథ్యంలో ఎస్ పి కేకు కట్ చేసి హెూంగార్డ్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ హెూంగార్డ్స్ యొక్క సేవలు అభినందనీయమని, హెూంగార్డుల సంక్షేమం పట్ల ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ సంక్షేమ సంఘం కోశాధికారి ఎల్లగౌడ్, శంకరాచారి, తిరుపతి, పాషా, మల్లయ్య, రామకృష్ణ, మసూద్, సురేష్ తదితర సీనియర్ హెూమ్ గార్డ్ మిత్రులు పాల్గొన్నారు. హెూంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మాకు అండగా నిలబడిన గౌరవ ఉన్నతాధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ఉపాధి హామీ పెద్ద పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముప్పిడి నాగేష్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా గ్రామీణ ఉపాధి హామీ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి నాగేష్ ని పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యుడిగా ఎంజల సతీష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని బీఆర్ఎస్పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్నిచాటి చెప్పారని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యా పితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేధరబోయిన కుమార్ యాదవ్, దామర శ్రీనివాస్,అసం తిరుపతి, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, దర్మూల రాజా సంపత్, మేడగోని రాజన్న, చెలకల జోవహర్, తుమ్మల అశోక్, విజపి సదానందం, రొడ్డ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబరు 6, అక్షరం న్యూస్.** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పిలుపునిచ్చారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రస్తుత చట్టాలు అమలవుతున్నాయని అన్నారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు - అంబేద్కర్

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్



జ్యోతి నగర్ఎన్టిపిసి, డిసెంబర్ 6: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం రామగుండం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్షల్ దుర్గం నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు, జోహార్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అవమానాలను, అంటరానితనాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు. తనలాంటి అవమానం తన జాతి బిడ్డలకు జరగకూడదని నా జీవితం మొత్తం పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న అణగారిన వర్గాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని కొనియాడారు. సామాజిక అసమానతలను రూపుమాపడానికి డాక్టర్ అంబేద్కర్ అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని అంటరానితనంపై, అగ్రకుల దురహంకారంపై గొంతెత్తిన స్వరమని. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సమాజ సేవకుడని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, దుర్గం లింగయ్య, మాథర వేణి మధు, జిమ్మిడి అశోక్, గోనే రమేష్, నాయుడు ప్రకాష్, ఇందిరమ్మ కాలనీ పెద్దలు కమురుద్దీన్, నాగేశ్వరరావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వరి తగిన న్యాయం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముందు అంగన్వాడి ల ధర్నా



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ అల్లూరు సెక్టార్ టు విటల్ నగర్ లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ జగదీశ్వర్కి ప్రమోషన్ ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడానికి నిరసిస్తూ శుక్రవారం అంగన్వాడీ టీచర్లు ధర్నా చేశారు. బాధితురాలు జగదీశ్వరి మాట్లాడుతూగోదావరిఖని విఠల్ నగర్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు రామగుండం ప్రాజెక్టు నుండి అల్లూరు సెక్టార్ విట్టల్ నగర్ 4 (2) కోడ్ నెంబర్ 113 అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ టీచర్ ఎస్ భాగ్యలక్ష్మి కుటుంబం నిమిత్తం కోసం ట్రాన్స్ఫర్ అయి వెళ్లడం జరిగింది. ఆ యొక్క స్థానంలో కేంద్రంలో 13 సంవత్సరాలుగా పనిచేస్తూ ఆయాకు అన్ని అర్హతలు ఉండి కూడా టీచర్గా ప్రమోషన్ ఇవ్వకుండా కేంద్రంలో ఉన్నటువంటి ఆయాకు స్థిర నివాసం కాకపోయినా ఆమెకు పిలిచి టీచర్ గా ప్రమోషన్ చేశారు. ఎం జగదీశ్వరి అనే నేను 13 సంవత్సరాల ఇక్కడ పని చేస్తూ కూడా నన్ను కాకుండా నివాసం లేని సప్లయకు పోస్ట్ ఇచ్చి అన్యాయం చేశారు. నేను నా సమస్యను సి డి ఈ ఓ రామగుండం కి డిడబ్ల్యుఓ పెద్దపల్లి కి మరియు 18-11-2024 రోజున ప్రజావాణిలో కలెక్టర్ పెద్దపల్లి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అయినా కూడా నా సమస్యకు పరిష్కారం చెప్పకుండానే పక్క సెంటర్లోని ఆయాకు మరుసటి రోజు 19-11-2024 నా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. ఆమె తప్పుడు పత్రాలు ఇచ్చిన గాని ఎంత తొందరగా ఆర్డర్ కాపీ ఇవ్వడానికి అత్యున్నతమై అర్థం కావడం లేదు దీని మీద తగిన సమగ్ర దర్యాప్తు చేసి న్యాయం చేయాలని వారంతా డిమాండ్ చేశారు.

## టీమ్, మాల మహానాడు గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ టీ జంక్షన్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం టీ మాల మహానాడు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, ముక్క సుదర్శన్, కాసర్ల వెంకటస్వామి, ట్రెజరర్ బందే అంజయ్య, పిట్టల వెంకటి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ మాల మహానాడు రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు మాలేం మధు, దబ్బెట కమలాకర్, ఎరుకల లక్ష్మణ రావు, సలహాదారులు మేకల నారాయణ, నంది నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ సోగాల వెంకటి, ఉపాధ్యక్షులు కొండ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల లింగమూర్తి, సెక్రటరీ బెందాల నరసింహారావు, భీమ్ సేన్, జిల్లా పిఈటి అధ్యక్షులు పోతరాజు శంకరయ్య, కత్తరమళ్ళ రమేష్, నంది నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ మాల మహానాడు గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిశుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్దగల భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందుగుల రాజేశం జిల్లా టిఈఏఎం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్క సుదర్శన్ కాసర్ల వెంకటస్వామి ట్రెజరర్ బందే అంజయ్య పిట్టల వెంకటి అధ్యక్షులు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ మాల మహానాడు రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు మాలేం మధు దొబ్బెట కమలాకర్ ఎరుకల లక్ష్మణ రావు సలహాదారులు మేకల నారాయణ నంది నగేశ్వరరావు జనరల్ సెక్రెటరీ సోగాల వెంకటి ఉపాధ్యక్షులు కొండ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల లింగమూర్తి సెక్రెటరీ బెందాల నరసింహారావు భీమ్ సన్ జిల్లా పిఈటి అధ్యక్షులు పోతరాజు శంకరయ్య కత్తరమళ్ళ రమేష్ నంది నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో అంబేద్కర్ వర్ధంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అణగారిన వర్గాలకు సమాన వాట, సమన్యాయం దక్కేల రాజ్యాంగాన్ని పొందుపరచడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని ఎన్టిపిసి మాల మహానాడు సంఘం నాయకులు కత్తెరమల్ల రమేష్, గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టిపిసి, ఎఫ్.సి.ఐ సెంటర్లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల నారాయణ, దెబ్బేట కమలాకర్, కాసర్ల మల్లేష్, మేకల మహేందర్, కనకరాజు, మద్దెల శంకర్, దుర్గాప్రసాద్, పల్లికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చకాయల రాఘవలకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన

ఆ గ్రామ మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు అనారోగ్య కారణం చేత శుక్రవారం ఉదయం కన్నుమూశారు..విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ

దొడ్డ శ్రీనివాసరావు రాఘవులు కుటుంబాన్ని సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఆయన తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,మాగం వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు....

## వంగూరి మోసయ్య కు నివాళులర్పించిన మాదినేని..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం నూతనకల్ లో సిపిఎం సానుభూతిపరుడు వంగూరి మోసయ్య అనారోగ్యం కారణంతో మృతి చెందారు. అట్టి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మృతదేహాన్ని సందర్శించి జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన చిన్ననాటి నుండి పార్టీ కోసంపార్టీ అభివృద్ధి కోసం ఎత్తిన జండా దించకుండా తన చివరి శ్వాస వరకు పనిచేశారని వారి ఆశయ సాధన కోసం పని చేయటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు వారి వెంట సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు కళ్యాణపు కృష్ణయ్య దారెల్లి కృష్ణయ్య వంగూరి కిరణ్ నరసింహారావు గోడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో రుణమాఫీ పై సర్వే చేసిన రైతు సంఘం ..



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో పలుచోట్ల రుణమాఫీ పై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనేక సమస్యలు రైతు సంఘం దృష్టికి వచ్చాయి.. ఈ సర్వేలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పాల్గొని మాట్లాడారు రుణమాఫీ కానీ రైతులందరూ ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరం రాసి తెలియ చేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తి చేయకుండానే సంబరాలు చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు. మండలంలో చిన్న సన్నకారు రైతులు వేలాదిమంది రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి రుణమాఫీ ఆశ నిరాశగా మిగిలిందని అన్నారు ఒక వరి రైతుకు బోనస్ ఇచ్చి మిగతా పంటలను వదిలేసారని అన్ని పంటలకు బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య అయినాల రామలింగేశ్వరరావు, కర్లకంటి శ్రీనివాసరావు దారెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదు



ముఖ్యమంత్రి కి రైతులు లేఖలు ద్వారా పిర్యాదు..

రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ..

ఖమ్మం జిల్లా నుంచి రైతులు అందరు ముఖ్యమంత్రి కి లేఖలు పంపాలి..

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా:- రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలు

రుణమాఫీ లో ఏబై శాతం కూడా ఖమ్మం జిల్లా లో

రైతు రుణమాఫీ కాలేదు అని రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ఉంటుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

శుక్రవారం వైరా మండలం గన్నవరం లో రైతు రుణమాఫీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్యమంత్రి కి లేఖలు వ్రాశారు.రైతు రుణమాఫీ పోరు బాట కార్యక్రమం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రారంభించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు,లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగున పేర్చే ప్రయత్నం అన్నారు, ఖమ్మం జిల్లాలో బ్యాంకు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసే బాధ్యత జిల్లా నుంచి ఉన్న ముగ్గురు మంత్రులు తీసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,సాగునీటి సంఘం మాజీ చైర్మన్ వేమిరెడ్డి కొట్టి రెడ్డి, మాజీ సర్పంచ్లు విజయలక్ష్మి, బాణాల వెంకట్రావమ్మ ,రైతు సంఘం నాయకులు శీలం వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కారుమంచి జయరాజు , సత్యం రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టిపిసిలో హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

జ్యోతి నగర్ డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈనెల 7న ఎన్టిపిసి శాలపల్లి రోడ్డులోని శ్రీమయి హోటల్లో నిర్వహిస్తు న్నామని హెచ్ ఎం ఎస్ నాయకులు సిహెచ్ ఉపేందర్ తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి ఎస్ సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన వివరించారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గార్లు ఇతర ఆఫీస్ బేరర్లు లు మరియు వర్కింగ్ కమిటీ మెంబర్స్ హాజరవుతారని ఆయన చెప్పారు.

## మృతులకు నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం : వేర్వేరు ఘటనల్లో మృతి చెందిన వారి మృతదేహాలను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళు లు అర్పించారు. అమెరికా కాల్పుల్లో మృతిచెందిన రామన్నపేటకు చెందిన నూకరపు సాయితేజ మృతదేహం శుక్రవారం ఖమ్మం చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన గుగులోత్ శివరాజు, మూడు హర్షవర్ధన్ అనే విద్యార్థులు మృతిచెందారు. ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన వారి మృతదేహాలను కూడా దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం ,పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి,

న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, భారతరత్న" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడికి మనసారస్మరించుకుంటూ వారికి ఇవే మా వినమ్ర ఘన నివాళులు అర్పించిన..ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండల యువజన అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు వారాల అజయ్ , తల్లాడ మండల కన్వీనర్ దుగ్గిదేవర రవి, తల్లడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జమల్,బుజ్జి బాబు,చింటూ,నాగబాబు మరియు మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి...



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టౌన్షిప్ లోని అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు అనంతరం ఎఫ్సిఐ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎన్ టి పి సి ఎస్ ఆర్ సి డి సహకారంతో న్యూ పోరటపల్లి యుపిఎస్ అంగన్వాడి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు స్కూలు బూట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నవనీత్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి మహేందర్ కుమార్ సీనియర్ నాయకులు బండారి కనకయ్య ముక్క సుదర్శన్ కాసర్ల వెంకటస్వామి బాదే అంజయ్య తిరుమల శంకర్ జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి - మాజీ ఎంపీ నామ



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని నామ కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు..



ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ లో ఉన్న విగ్రహానికి లయన్స్ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను కాపాడుతున్నారని ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదని ఎంత గొప్పగా జీవించే మనదే ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి,మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్య మార్గదర్శ నిర్దేశకుడు..



బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6( అక్షరంన్యూస్)

అఖిలభారతవ యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నుండి అట్టడుగున సామాజిక స్పృహకు దూరమైన బహుజనులకు ఈ దేశంలో సామాజిక న్యాయం అందించాలని తపనతో పోరాటం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వారు చూపిన మార్గ నిర్దేశికత్వం వల్లనే బడుగు బలహీన వర్గాల వారు రాజకీయ సామాజిక, చైతన్యం కలిగి ఉన్నారని, రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వం తోనే పెద్ద యుద్ధం చేశారని, ఈ దశలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, కేంద్ర మంత్రి పదవిని సైతం త్యాగం చేసి మనకు మంచి భవిష్యత్తును ఇచ్చారని, అలాంటి వ్యక్తి ఈ దేశంలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచిపోతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో. వాకదాని కోటేశ్వరరావు తెల్లబోయిన రమణ, పొదిలి భూపతి రాగం బాబు కనక బండి విజయలక్ష్మి , మేడిదల తిరుపతిరావు

ఫంకు మురళి, నన్నె బొయిన సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 06(అక్షరం న్యూస్):

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ముల్కనూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం కోసం తన జీవితాన్ని కుటుంబాన్ని సర్వస్వం అర్పించిన అంబేద్కర్ తుది శ్వాస వరకు భారత పీడిత ప్రజల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం సాధించుకునేందుకు ఆయన ఆశయాలను ప్రజలందరికీ చేరువ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలుగూరి రాజు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ద్యాగల సారయ్య, రేణిగుంట్ల బిక్షపతి, మండల సురేందర్, మాడుగుల అశోక్, కండె సుధాకర్, తూముల సదానందం, తాళ్లపల్లి ఐలయ్య, కొమ్ముల రవీందర్, అంబాల చక్రపాణి, గజ్జల రమేష్, బొల్లంపల్లి కాంతారావు, సిద్దమల్ల రమేష్, మాడుగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సంధ్యను అభినందించి ,రివార్డ్ లిఅందించిన వైరా ఏసిపి రెహమాన్..





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6( అక్షరంన్యూస్)

మధిర వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకొని రిమాండ్ చేసిన సందర్భంగా ఏసిపి యం.ఏ

రెహమాన్ పట్టణ ఎస్ఐ సంధ్యను అభినందించి రివార్డును అందజేశారు. అదేవిధంగా దొంగను పట్టుకోవడంలో సహకరించిన కానిస్టేబుల్స్ కి హెూంగార్డు కి రివార్డును అందించారు. సిఐ మధు ఉన్నారు.

## హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు.. రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి..

అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి..

విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోడాం హమాలీల ఆవేదన..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం, డిసెంబర్ 6 : ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎప్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ది సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## హరి హర సుత అయ్యప్ప క్షేత్రం లో డిప్యూటీ సీఎం సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నదాన కార్యక్రమం



ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు స్వయం గా అన్నం వడ్డించి అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అని చెప్పి అన్నదాన%శీ% చేసారు మల్లు నందిని ..మల్లు నందిని మాట్లాడుతూ మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు అన్నదానం చేయడం చాలా అదృష్టం గా భావిస్తున్న అని అన్నారు. ఈ అయ్యప్ప గుడి తమకు చాలా సెంటిమెంట్ అని తెలియచేస్తూ భట్టి గారు ప్రతి సారి నామినేషన్ కి వెళ్లే అపుడు ముందుగా ఇక్కడ పూజ చేసిన తర్వాతనే వెళ్లి నామినేషన్ వేస్తారని తెలియచేసారు .. అందుకే మాకు మన వైరా అయ్యప్ప దేవాలయం చాలా సెంటిమెంట్ అని తెలియచేసారు మల్లు నందిని గారికి దేవాలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ , ప్రధాన కార్యదర్శి రంగా జనార్దన్ , ఫౌండర్ చైర్మన్ పెనుగొండ రామారావు ,కొప్పురావూరి కృష్ణ మూర్తి , వైస్ చైర్మన్ యాంద్రపూడి శివ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు ..

## అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం..

గట్ల నర్సింగాపూర్ గ్రామస్తుల ప్రతిజ్ఞ



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 06(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు అంబేద్కర్ గొప్పతనాన్ని కీర్తించారు. గ్రామంలోని కూడలిలో రానున్న రోజుల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్/ 7 డిసెంబర్/ అక్షరం న్యూస్:

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం కోసం తన జీవితాన్ని, కుటుంబాన్ని సర్వస్వంగా అర్పించిన అంబేద్కర్ తుది శ్వాస వరకు భారత పీడిత ప్రజల కోసం పోరాడిన మహనీయుడిగా ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ అమరవీరుల మృతి ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి గౌరవించారు. ఈ కార్యక్రమానికి గూడెల్లి ముఖేష్ ఆధ్వర్యం వహించగా, విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు యాకయ్య, అంబేద్కర్ ఈస్ట్ గూడెల్లి యాకయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడి సాగర్, రాసపల్లి రాజేంద్రప్రసాద్, బీజేపీ చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్, విజయ్, ఎండీ ఉమర్ ఫారూఖ్, మొగరం శివకుమార్, ఆముదాల కిరణ్, ప్రవీణ్, ఆటో డ్రైవర్ ఎండీ జోసెఫ్, కొంకటి శ్రావణ్ కుమార్, యెంపల్లి ఆకాష్, విజయ భాస్కర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం సాధించేందుకు ఆయన ఆశయాలను అందరికీ చేరువ చేయాలని ప్రతినీడించారు.

## 8న జరిగే సిపిఎం ఖమ్మం డివిజన్ మహాసభ ను జయప్రదం చేయండి. ..



మహాసభల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా నాయకులు

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

జరిగే సిపిఐఎం ఖమ్మం నియోజకవర్గస్థాయి మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సెయింట్ మేరీస్ ఎయిడెడ్ పాఠశాల నందు జరిగే మహాసభల ఏర్పాట్లను సిపిఎం ఖమ్మం ప్రతినిధి బృందం పరిశీలించారు. గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పైన చర్చించి పోరాట కార్యక్రమాలకు రూప కల్పన చేయనున్నట్లు వారు తెలియజేశారు. 8వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక ఒక్క నిమిషం చర్చి కాంపౌండ్ నుండి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన ఉంటుందని తెలియజేశారు. కావున నియోజకవర్గ పరిధిలోని ప్రతినిధులందరూ సకాలంలో హాజరు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల మీరా, నాయకులు అంబటిపూడి సుధాకర్, ఉమ్మినేని రాంబాబు, పుట్టా రవి, దాసరి నాగేశ్వరరావు, సత్తారు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి..



పైలట్ ప్రాజెక్ట్ కింద వచ్చిన సాయిల్ సాంపిల్స్

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య

మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్

ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్లారం రైతువేదిక నందు తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దంతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య తల్లాడ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారి తోరివ్యూ మీటింగ్ నిర్వహించారు .ఈ మీటింగ్ నందు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మన మండలంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని మరియు

పైలట్ ప్రాజెక్ట్ కింద వచ్చిన సాయిల్ సాంపిల్స్ ని త్వరగా పూర్తి చేయాలనీ.. సీడ్ ప్రొడక్షన్ కింద మొక్కజొన్న వేసుకున్న రైతులు కంపెనీ తో అగ్రిమెంట్ చేసుకోనే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా అందజేత



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 06(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన భూనాద్రి వెంకటస్వామి భార్య లక్ష్మి గత ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించింది. ఆమె బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉంది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రూ.2 లక్షల పార్టీ ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా కెసిఆర్ వెన్నంటే ఉంటాడని తెలిపారు. అనంతరం అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ముల్కనూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, బి ఆర్ ఎస్ నాయకులు మారుపాటి మహేందర్ రెడ్డి, నవాబ్ పాషా, దార్న శ్రీనివాస్, మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రభాకర్, కండె రమేష్,కండె సుధాకర్, కండె సంజీవ్, చక్రపాణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్త గూడెం/ 7 డిసెంబర్ అక్షరం న్యూస్:

సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ (%ణజణజ%) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టి సారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. డిసిసిబి, నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం, నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చుని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం మరియు దానా తయారీ పరిశ్రమలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి, నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతోపాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాన తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ, కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ ), సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేడ్కర్ కు నివాళులర్పించిన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో మహ్మద్ బషీర్, శివ గంగ, శ్రావణ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కు నివాళి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని ప్రేమ్ గౌడ్ బాస శ్రీను, అడికే అర్జున్, రాజేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ వాంబేకాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా శ్రమించిన మహానీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ అని, ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి కుమార్, అనిల్, లక్ష్మారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# పాత కేసులలోని వారెంట్లు అమలుపరచాలి



-పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం,

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/నవంబర్ 6/అక్షరం లీగల్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత కేసులలోని వారెంట్లు అమలుపరచాలని, లేనియెడల జామీను దారులకు నోటీసుల ద్వారా కోర్టుకు పిలిపించాలని, ముద్దాయిలకు సమన్లు త్వరితగతిన అందజేయాలని పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించి ఆదేశించారు. చెక్కు బౌన్స్ కేసులలో కూడా వారంట్ల అమలుపరిచే బాధ్యత, నోటీసులు ముద్దాయిలకు అందించే బాధ్యత పోలీసు అధికారులదే అని గుర్తు చేశారు. గంజాయి కేసులలో వారంట్ లు అమలుపరచాలని లేదా జమీదారులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. గంజాయి కేసులలో వేరే రాష్ట్రంలోని వారికి బెయిల్ మంజూరు చేయకూడదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులతో కొత్తగూడెం కోర్టులు మణుగూరు ఇల్లందు కోర్టులోని జరుగుచున్న జరగబోయే అదనపు నిర్మాణాల గురించి సమీక్షించి, త్వరితగతిన పూర్తిచేయాలని టెండర్లు ఇవ్వని వారికి త్వరితగతిన టెండర్లు పిలిచి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత, రెండవ అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు ఎన్.లావణ్య, జి.నాగలక్ష్మి, బి. విశ్వశాంతి , కొత్తగూడెం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెల్దండి వెంకటేశ్వరరావు, ఐ నాగేశ్వరరావు, సురేష్, జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి సి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ యాదవ్,కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్, ఇల్లందు డిఎస్పి చంద్రబాబు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎక్సైజ్ డిఎస్పి కరంచంద్, ఖమ్మం జిల్లా జైలరు శ్రీధర్, భద్రాచలం స్పెషల్ జైలర్ ఉపేందర్, ఇల్లందు జైలర్ చంద్రశేఖర్, కొత్తగూడెం, పాల్వంచ, యెల్లందు, మణుగూరు,భద్రాచలం డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు ఏఎస్ఐలు, కోర్ట్ కానిస్టేబుళ్లు కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించిన మ హానీయుడు అంబేడ్కర్

– కార్పొరేటర్ సాగర్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ సాగర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తలారి ప్రేమ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన..ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)

ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మట్టా అన్నారు. తల్లాడ రైతు వేదిక నందు తల్లాడ తాసిల్దార్ వనజ అధ్యక్షతన జరిగిన కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై ఆమె చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తాసిల్దార్. ఏ. వనిజ,ఎంపీడీవో చంద్రమౌళి, డిఈ శ్రీనివాసరావు, ఎస్సై కొండలరావు,

ఈవో కృష్ణారావు, జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ కుమార్ చౌదరి, ఆర్ ఐ లుతల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దగ్గుల రగుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దుండేటి వీరారెడ్డి, దీవిల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

గోపిశెట్టి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి నంబూరికనకదుర్గ, నీలాద్రి గుడి డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, రామంజవరం మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి,సాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జున్, గణేష్ ల రవి, తాళ్ల జోసెఫ్, రామ అప్పారావు, జక్కంపూడి కిషోర్ ,గోవింద శీను, పొన్నం కృష్ణయ్య, తూము వెంకటనారాయణ, కెవి వెంకటేశ్వరరావు, పోట్టేటి జనార్ధన్ రెడ్డి, వడ్డె రామారావు,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, జమాల్, నరేష్, యాకోబు, కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పొట్టేటి బ్రహ్మ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్ మరొకరికి చాలా కాపీ ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం



-ఘనంగా డా.బీ.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు...
-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..
భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/నవంబర్6/అక్షరం న్యూస్ :

అంబేద్కర్ స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు పోరాడుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపకుడు,బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త,న్యాయకోవిధుడనీ,అంటరానితనం,కులవివక్షలపై అలుపెరుగని పోరు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్ళు కూడా తాగే పరిస్థితి లేని,మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం,ఉన్నతమైన పదవులలో ఉంచడంకోసం తాను నిలువునా కొవ్వత్తిలా కరుగుతూ అణగారిన వర్గాలను అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కు సాధించి మన విలువను పెంచిన మహనీయుడని,తన చదువును, జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి అంకితం చేశారని,ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలకు రక్షాకవచమని,రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని,ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిధాయకమన్నారు. ఆయన ఆశయాలను సాధించడం,ఆయన ఆలోచనా విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యం అని అన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,కనకరాజు,ఈసం మురళి,బన్నీ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సంపూర్ణ అవగాహన కల్పించాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి.. కలెక్టర్‌లి
ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్
ఖమ్మం /తల్లాడ డిశంబర్ -6( అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడీలు ఇచ్చారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఏపీవో లు, మునిసిపల్ కమిషనర్ల కు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు.జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు, ఇందులో అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ అన్నారు. రోజుకు ఒక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి, ఈ నెల 20 లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని.



హన్మకొండ జిల్లా /డి. సి. సి భవన్ /అక్షరం న్యూస్ :హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు %డ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ , వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు శ్రీ బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి లకావత్ ధన్వంతి పాల్గున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని, అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన దక్షతను చాటుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానం : గోకరి సురేష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డు దాత్రి కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం 18వ వార్డు ధాత్రి కాలనీలో జరుగుతున్న పనులను గోకరి సురేష్‌గౌడ్ పరిశీలించారు. రోడ్డు కటింగ్ విషయంలో కానీ, మ్యాన్ హోల్స్ హైట్ లేపడంలో కానీ ఎక్కడ తగ్గకుండా పని చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుందని, నాణ్యత విషయంలోనూ తగ్గడం లేదని వివరించారు.

## రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ లో మానసిక దివ్యాంగుల సమస్యలపై అవగాహన




హన్మకొండ జిల్లా /నక్కల గుట్ట /అక్షర న్యూస్ :అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా హన్మకొండ లోని రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ లో మానసిక దివ్యాంగుల సమస్యలపై అవగాహన అంశంపై మల్లికా%శీ%బ మనో వికాస కేంద్రం నిర్వాహకు రాలు బండా రామలీల సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాల డాక్టర్ కె అనితా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మానసిక దివ్యాగులకు ప్రతి హక్కులు ఉంటాయని అన్నారు. దివ్యాగు%శీ%లు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని అన్నారు.దివ్యా%శీ%గులు సమాజంలో కావాల్సిన గుర్తింపు, వారికి అవసరమైన నర్సింగ్ సేవలను ఈ పిల్లలకు ఏవిధంగా అందించాలి అని వివరించారు.రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ వారు మల్లికా%శీ%బ సంస్థ కి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, , ,సీడబ్లయూసీ నుండి వసుధ, సుధాకర్ ,, మధు మల్లికా%శీ% బ సంస్థ నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ,కళ్యాణ్, సిబ్బంది , పిల్లలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌కు నివాళులర్పించిన : పి.కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, యువ నాయకులు పి.కార్తీక్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ రాము యాదవ్, రఘు యాదవ్, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన మాజీ డీజీపీ గోపినాథ్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి అన్నారు. రాజేంద్ర నగర్ సర్కిల్లోని బాబుల్ రెడ్డి నగర్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, ప్రధాన కార్యదర్శి మాలతి, ప్రియాంక, ఏబ్నేజర్, పి. మాధవి సలహాదారులు జ్ఞానేశ్వర్, నాయకులు గుంటి సురేష్, పి. కృష్ణ, సైషిండే, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి




- కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ : భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, భరతరత్న, సంఘ సంస్కర్త, బడుగు బలహీనవర్గాలకు, అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేశారన్నారు. ఆ మహానుభావుడిని స్ఫూర్తిగా తీసుకుని వాటి ఆశయ సాధనకు, లక్ష్యాలను నెరవేర్చే విధంగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వై శ్రీధర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల సమస్యను పరిష్కరించాలి

**జీపుజాతరను విజయవంతం చేయాలి**

**సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్,**

**ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సునీత, కోశాధికారి లలితలు**




రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 06 / అక్షరం న్యూస్ :

ఆశవర్కర్ల కోసం చేపడుతున్న జీపు జాతర కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆశవర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సునీత, కోశాధికారి లలితలు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అందరికీ లెప్రసీ సర్వే బిల్లులు గత రెండు సంవత్సరాల కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఆశా వర్కర్స్ 28 వేల పైచిలుకు కార్మికులు ఉంటారన్నారు. రంగారెడ్డి జిల్లాలో 42 బిఎస్సిలో 1385 మంది ఆశ కార్మికుల అందరికీ లక్షల రూపాయలు పెండింగ్ లో పెట్టడమే కాకుండా ప్రభుత్వ పనులను చేయించుకుంటున్నట్లు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులందరికీ రూ.18 వేల రూపాయల ఫిక్స్ వేతనం చేస్తామని, ఉద్యోగులుగా గుర్తిస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేల రూపాయలు ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారన్నారు. కానీ వాటిని ఇప్పటికీ అమలు చేయట్లేదని, వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ నిర్మల్ జిల్లాలో జీపు జాతర ప్రారంభమై రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 30వ తేదీన మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంతానికి రావడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆశా కార్యకర్తలు, కార్మికులందరూ ఆ జీపుజాతరను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఈ నెల 31వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ముగింపు ముగింపు సభ ఉంటుందన్నారు. ఆశ కార్మికులు జీపుజాతరను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు జె పెంటయ్య, ఎం అశోక్, ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకురాలు రాధిక, సునంద, భాగ్యలక్ష్మి, నిర్మల, గీత మాధవి, బాలమణి, కవిత, సంధ్యారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కు ఘన నివాళులు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్.

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఓదెల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి గంట రాములు యాదవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో అన్ని వర్గాలు ముందుండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడిగా ఉన్నారని, అలాంటి మహానీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అట్టడుగు వర్గాలు కృషి చేయాలని, ఆయన మార్గంలో పయనించాలని సూచించారు. రానున్న రోజుల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని గంట రాములు యాదవ్ పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609